



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 4 సంచిక: 142, పేజీలు - 08

సోమవారం, సెప్టెంబర్ 23, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## జమిలీ ఎన్నికలకు బీఆర్ఎస్ అనుకూలమేనా.?

### - కాంగ్రెస్ వ్యతిరేకించిందని సమర్థిస్తారా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో జమిలీ ఎన్నికల నిర్వహణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాల్లో ఉంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ నివేదికకు ఆమోదం తెలిపారు. ఇక పార్లమెంట్‌లో బిల్లు పెట్టి పాస్ చేసుకోవాల్సి ఉంది. ఇందు కోసం రాజ్యాంగ సవరణ అవసరం అయితే చేస్తారు. ఇప్పటికే లా కమిషన్ కూడా అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకుంది. గతంలో బీఆర్ఎస్ జమిలీకి సానుకూలత తెలిపింది. ఇప్పుడు ఆ పార్టీ విధానంపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

**- గతంలో జమిలీకి అనుకూలత తెలిపిన బీఆర్ఎస్**

భారత రాష్ట్ర సమితి జమిలీ ఎన్నికలపై ఇప్పుడు ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు కానీ గతంలో గట్టిగా సమర్థించింది. కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు లా కమిషన్‌కు కూడా తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పింది. ఢిల్లీలో బీఆర్ఎస్ తరపున ప్రతినిధిగా వ్యవహరించే మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆయా సంస్థలు నిర్వహించిన సమావేశాలకు హాజరై అధికారికంగా తమ పార్టీ విధానాన్ని వెల్లడించారు. తమ పార్టీ జమిలీకి అనుకూలమని తెలిపారు. కేంద్ర లా కమిషన్ 2018 జూలై, ఆగస్టు మాసాల్లో ఐదు రోజుల పాటు వివిధ పార్టీల అభిప్రాయాలను తెలుసుకుంది. 2018 జూలై 8న బీఆర్ఎస్ తరపున వినోద్ కుమార్ హాజరై జమిలీకి మద్దతు తెలిపారు. దేశానికి కూడా జమిలీ వల్ల లాభం ఉంటుందన్నారు. అది అధికారికంగా నమోదైన అభిప్రాయం.

**- పార్టీ నిర్ణయాలు మాత్రం జమిలీకి వ్యతిరేకం**

అయితే కేసీఆర్ పార్టీ నిర్ణయాల్లో మాత్రం జమిలీకి వ్యతిరేకంగా తీసుకున్నారు. నిజానికి తెలంగాణలో జమిలీ ఎన్నికలే జరగాలి. 2014లో అసెంబ్లీకి లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కానీ 2019లో జమిలీ ఎన్నికలు జరిగితే తమకు నష్టం జరుగుతుందని జాతీయ అంశాలు ఓటింగ్ ప్రయారిటీగా మారుతాయన్న అంచనాతో ఐదు నెలల ముందుగానే ఎన్నికలకు వెళ్లారు. దాంతో జమిలీకి అవకాశం లేకుండా పోయింది. జమలీ జరిగితే తమకు నష్టమని బీఆర్ఎస్ అప్పుడు భావించింది. ఇప్పుడు ఏం చేస్తుందన్నది మాత్రం ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

??కాంగ్రెస్ వ్యతిరేకత - కాంగ్రెస్‌తో గొంతు కలపలేని పరిస్థితి

2లో..

## జంతర్ మంతర్ వేదికగా బీజేపీని ఇరుకున పెట్టిన కేజ్రీవాల్

### - దేశంలో మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చా



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'జంతాకీ అదాలత్' నిర్వహించారు. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత జంతర్ మంతర్ వేదికగా బీజేపీని ఇరుకున పెట్టారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ను ఐదు ప్రశ్నలు అడిగారు. కాగా కేజ్రీవాల్ సంధించిన ప్రశ్నలపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి మరియు ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొట్టడానికి మరియు అవినీతి నాయకులను తన గుప్పిట్లోకి చేర్చుకోవడానికి కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించుకునే బిజెపి రాజకీయాలను ఆర్ఎస్ఎస్ అంగీకరిస్తుందా అని కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోడీపై విరుచుకుపడ్డారు. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత తన మొదటి 'జంతా కీ అదాలత్' బహిరంగ సభలో కేజ్రీవాల్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఐదు ప్రశ్నలు అడిగారు. పదవీ విరమణ వయస్సుపై బిజెపి పాలన కూడా మోడీకి వర్తిస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. మేం జాతీయవాదులమని, దేశభక్తులమని ఆర్ఎస్ఎస్ వ్యక్తులు అంటున్నారని, గౌరవంగా మోహన్ భగవత్‌ను ఐదు ప్రశ్నలు అడగాలని కేజ్రీవాల్ అన్నారు. రాజకీయ నాయకులను 'అవినీతిపరులు' అని పిలిచి, వారిని తమ గుప్పిట్లోకి చేర్చుకునే బీజేపీ రాజకీయాలతో మీరు ఏకీభవిస్తారా అని భగవత్‌ను ప్రశ్నించారు.

??అరవింద్ కేజ్రీవాల్ సంధించిన 5 ప్రశ్నలు

1. మోడీ జి పార్టీలను విచ్ఛిన్నం చేయడం మరియు ఈడీ లేదా సిబిఐ లతో బెదిరించడం ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను పడగొట్టడం సరైనదేనా?
2. అవినీతిపరులని తానే స్వయంగా పిలిచే అవినీతి నేతలను మోదీజీ తన పార్టీలో చేర్చుకున్నారు, ఇలాంటి రాజకీయాలను మీరు అంగీకరిస్తారా?
3. ఆర్ఎస్ఎస్ గర్భం నుంచి బీజేపీ పుట్టింది, బీజేపీ దారితప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆర్ఎస్ఎస్‌పై ఉంది, మోడీ జీ తప్పుడు పనులు చేయకుండా మీరు ఎప్పుడైనా ఆపారా?
4. జేపీ నడ్డా లోక్‌సభ ఎన్నికల సమయంలో తనకు ఆర్ఎస్ఎస్ అవసరం లేదని అన్నారు. కొడుకు అంతగా ఎదిగిపోయాడా? కొడుకు మాతృసంస్థపై తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నాడు. అతను ఇలా చెప్పినప్పుడు నీకు బాధ కలగలేదా?
5. 75 ఏళ్ల తర్వాత నేతలు రిటైర్ అవుతారని మీరు చట్టం చేశారు%ోో% మోడీ జీకి ఈ రూల్ వర్తించదని అమిత్ షా చెబుతున్నారు. అద్వానీ జీకి వర్తించేది మోడీ జీకి ఎందుకు వర్తించదు?.


కేజ్రీవాల్ ఇంకా మాట్లాడుతూ గత పదేళ్లుగా నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాం, కరెంటు, నీళ్లు ఉచితంగా చేశాం, ప్రజలకు వైద్యం ఉచితంగా చేశాం. విద్యను అద్భుతంగా తీర్చిదిద్దాం. మా నిజాయితీపై దాడి చేసి,

2లో..

## కూకట్‌పల్లిలో హైడ్రా కొరడా


### - నల్ల చెరువు చుట్టూ నిర్మాణాల కూల్చివేత

2లో..




## వెంకటేశ్వరస్వామి వాళ్ల అకౌంట్స్ సెటిల్ చేస్తాడు

### - లడ్డూ వివాదంపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు



అమరావతి (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి ప్రసాదాలలో కల్తీ చేసి ఘోరమైన అపచారం చేశారని గత వైసీపీ పాలకులపై ఏపీ సీఎం చంద్రబాబు ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు. టీటీడీ అధికారులు గుజరాత్ కు పంపిన నెయ్యి శాంపిల్స్ పరీక్షించగా ఆవు కాకుంగా ఇతర జంతువుల కొవ్వు కలిసినట్లు రిపోర్టులో బహిర్గతమైంది. కూటమి ప్రభుత్వం తమపై దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం జగన్ సైతం ఘాటుగానే స్పందించారు. ప్రధాని మోదీ స్పందించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి తిరుమలపై జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్ రాసిన లేఖలో కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు తిరుపతి వివాదంపై మరోసారి స్పందించారు. ఆదివారం రాత్రి ఉండవల్లిలోని ఆయన నివాసంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళ్తుండగా అప్పుడే నామీద దాడి జరిగింది. అదొక మిరాకిల్. 24 క్లైమోర్ మైన్స్ తో దాడి జరిగితే సాక్షాత్తూ భగవంతుడే నన్ను కాపాడాడు. లేకపోతే బతికే అవకాశమే లేదు. దాన్ని నేను పునర్జన్మగా భావిస్తాను. అందుకే ఏ పనిచేసినా రెండు నిమిషాలు వెంకటేశ్వరస్వామిని తలుచుకుంటాను. స్వామి వారితో ఇలాంటి అనుబంధం, భక్తి ఉన్న సమయంలో

2లో..

*తిరుపతి లడ్డూ కాంట్రవర్సీలో*

## ప్రధాని మోదీకి లేఖ

- తిరుమల లడ్డూ వ్యవహారంలో గత ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు
- వాస్తవాలు వెలికితీయాలంటూ ప్రధాని మోదీని కోరిన జగన్
- కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వెల్లడి
- సున్నితమైన అంశాన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని విమర్శలు



అమరావతి (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి లడ్డూ వివాదంపై వాస్తవాలు నిగ్గు తేల్చాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వైఎస్ జగన్ లేఖ రాశారు. నిరాధార ఆరోపణలు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను, ప్రతిష్టను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని ఈ లేఖలో వైఎస్ జగన్ ఆరోపించారు.

2లో..

## పాతబస్తీలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్

- హైదరాబాద్ మరోసారి ఎన్ఐఏ సోదాలు
- పాతబస్తీలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ రిజ్వాన్ మకాం
- సైదాబాద్‌లోని గ్రీన్ వ్యూ అపార్ట్మెంట్‌లో సోదాలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ పాతబస్తీలో మరోసారి ఎన్ఐఏ సోదాలు నిర్వహించింది. అయితే మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ అయిన రిజ్వాన్ అబ్దుల్‌ను ఆగస్టులో ఢిల్లీలో ఎన్ఐఏ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కాగా రిజ్వాన్‌ను విచారించగా కొన్నాళ్ల పాటు హైదరాబాద్ పాతబస్తీలో మాకాం వేసినట్టు తెలసింది. పాతబస్తీలోని సైదాబాద్‌లోనే

2లో..

## ఒక్కో సింగరేణి కార్మికుడికి రూ.1.8 లక్షల నష్టం

### - దసరా బోనస్‌పై కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల దసరా బోనస్ ప్రకటించింది. సింగరేణి కార్మికులు ఒక్కొక్కరికి రూ.1.90 లక్షలు బోనస్ అందిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికుల ప్రయోజనం కోసం బోనస్ అందిస్తున్నట్లు చెప్పారు. అయితే తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ప్రకటించింది దసరా బోనస్ కాదని,

2లో..

## తిరుమల లడ్డులో 'గుట్కా ప్యాకెట్'

### - ఇదేక్కడి ఘోరం గోవిందా



ఖమ్మం (ప్రశ్న న్యూస్) ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదాన్ని జంతువుల కొవ్వుతో తయారుచేశారనే వార్త ఇప్పుడు దేశ వ్యాప్తంగా వివాదంగా మారిన సంగతి తెలిసిందే . దీనిపై యావత్ హిందువులు , రాజకీయ నేతలు , ఇలా ప్రతి ఒక్కరు ఆగ్రహం వ్యక్తం చేస్తూ దీనికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు విధించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగానే మరో వివాదం వెలుగులోకి వచ్చింది. తిరుమల లడ్డు ప్రసాదంలో 'గుట్కా ప్యాకెట్' రావడం భక్తులను మరింత షాక్

2లో..

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చిరంజీవి

- గిన్నిస్ రికార్డుల్లోకి మెగాస్టార్ చిరంజీవి
- హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమం
- ఆమిర్ ఖాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్

2లో..



## 4 నెలల్లో 4500 మంది ఫోన్లు ట్యాప్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి సంచలన విషయాలు
- 4 నెలల్లో 4500 ఫోన్లు ట్యాపింగ్ చేసినట్టుగా సమాచారం
- బాధితుల్లో 80 శాతానికి పైగా ఎయిర్ టెల్ కస్టమర్లుగా గుర్తింపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఈసారి సంచలన విషయాలు వెలుగులోకి

2లో..

## ఇస్లామోఫోబియా, హిందూ ఫోబియా

### - ఒవైసీ, బండి సంజయ్ మధ్య మాటల యుద్ధం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. మదర్సాలపై వ్యాఖ్యానించిన బండి సంజయ్ కి ఇస్లామోఫోబియా

2లో..

## తిరుపతి లడ్డూ కాంట్రవర్సీలో ప్రధాని మోదీకి లేఖ

కూకట్ పల్లి నల్లచెరువులోని ఆక్రమణలు అన్నీ హైడ్రా ఆధ్వర్యంలో కూల్చేస్తున్నారు. నల్ల చెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలుగా ఉండేదని ఇందులో ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్‌లో ఏడు ఎకరాలు ఆక్రమణకు గురైనట్లుగా హైడ్రా అధికారులు గుర్తించారు. బఫర్ జోన్‌లోని నాలుగు ఎకరాల్లో దాదాపు 50కిపైగా పెద్ద పెద్ద భవనాలు, అపార్ట్ మెంట్లు నిర్మించినట్లుగా అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్‌లోని మూడు ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. అయితే, భవనాల్లో నివాసం ఉంటున్నందున వాటి జోలుకు పోకుండా దాదాపు 16 షెడ్లను హైడ్రా కూల్చివేసింది. కూల్చివేతలు జరుగుతున్నందున అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. హైదరాబాద్ చెరువులు, కుంటల పరిరక్షణ కోసం ప్రయత్నిస్తున్న హైడ్రా తాజాగా సంగారెడ్డి జిల్లాపై ఫోకస్ చేసింది. దీనికి సంబంధించి జిల్లాలోని అమీన్ పూర్ మండలంలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన భవనాలు, ఆక్రమణలను హైడ్రా అధికారులు శనివారం పరిశీలన చేశారు. కిష్టారెడ్డిపేటలో దర్గా పక్కన ప్రభుత్వ స్థలంలో నిర్మించిన 3 భవనాలను అధికారులు చూశారు. పూర్తి సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఆ తర్వాత పటేల్ గూడలోని సర్వే నెంబర్ 12లో ఇళ్లను, ఐలాపూర్ గ్రామ పరిధిలోకి వచ్చే కోర్టు పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు ఆరోపణలున్న భారీ అపార్ట్‌మెంట్లను, బీరంగూడ సంత పరిసరాల్లోని శంభునికుంటలోనూ ఆక్రమణలను హైడ్రా సిబ్బంది పరిశీలించారు. చెరువు విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్ల హద్దులను అధికారులు గుర్తించారు. పరిశీలన చేసిన తర్వాత మరుసటి రోజు ఉదయమే కూల్చివేత చర్యలను హైడ్రా అధికారులు మొదలుపెట్టారు.

## పాతబస్తీలో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్

చాలా రోజులు తలదాచుకున్నట్టు విచారణలో తెలిసింది. దీంతో రిజ్వాన్‌ను వెంటబెట్టుకుని పాతబస్తీ చేరుకున్న ఎన్ఐఏ అధికారులు అతను ఉన్న గ్రీన్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. సుమారు గంటపాటు ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. అయితే రిజ్వాన్ అబ్దుల్ ఐసిస్‌తో సంబంధం ఉన్న మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్. ఐసిస్ పూణే మాడ్యూల్‌లో భాగంగా రిజ్వాన్ అబ్దుల్ పనిచేస్తున్నట్టు సమాచారం. అయితే రిజ్వాన్ కదలికలపై ఫోకస్ పెట్టిన ఎన్ఐఏ.. ఢిల్లీలో పట్టుకుంది. అరెస్ట్ సమయంలో రిజ్వాన్ నుంచి.. 30 బోర్ పిస్టల్స్, 3 లైవ్ కాట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నారు. అంతకు ముందు రిజ్వాన్‌ను పట్టించినవారికి.. 3 లక్షల రూపాయల నజరానా ఇవ్వనున్నట్టు గతంలో కేంద్ర హోం శాఖ ప్రకటించింది కూడా. ఢిల్లీలో అరెస్ట్ అనంతరం రిజ్వాన్ ఎన్ఐఏ అధికారులు తమదైన శైలిలో విచారించగా తాను హైదరాబాద్ పాతబస్తీలో చాలా రోజుల పాటు తలదాచుకున్నట్టు తెలిపారు. సైదాబాద్ గ్రీన్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో కొన్ని నెలల పాటు ఉన్నట్టు నిర్ధారించుకున్న తర్వాత రిజ్వాన్‌ను వెంటబెట్టుకుని మరీ ఆ అపార్ట్ మెంట్?లో సోదాలు నిర్వహించారు. అయితే అపార్ట్ మెంట్‌లో ఏమేమి స్వాధీనం చేసుకున్నారన్నదానిపై మాత్రం ఇంకా సమాచారం లేదు. మరోవైపు ఇదే విషయంపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాతబస్తీలో టెర్రరిస్టులను ఎంఐఎం పెంచిపోషిస్తోందంటూ కాంట్రవర్సీ కామెంట్లు చేశారు. దేశం మొత్తంలో ఎక్కడ టెర్రరిస్టులు దొరికిన వాళ్లలో ఎవరికో ఒకరికి పాతబస్తీతో లింక్ ఉంటుందని చెప్పుకొచ్చారు. పాతబస్తీని రోహింగ్యాలకు, టెర్రరిస్టులకు అడ్డాగా మార్చేస్తున్నారని ఆరోపించారు. ఓవైసీ కుటుంబం అనుమతితోనే టెర్రరిస్టులు పాతబస్తీలో తలదాచుకుంటున్నారని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాతబస్తీని ప్రక్షాళన చేసి న్యూసిటీగా మార్చేస్తామని బండి సంజయ్ తెలిపారు.

## వెంకటేశ్వరస్వామి వాళ్ల అకౌంట్స్ సెటిల్ చేస్తాడు

అపచారం జరిగింది. వెంకటేశ్వరస్వామి అకౌంట్స్ సెటిల్ చేస్తాడు. వైఎస్సార్ హయాంలో 7 కొండలను 5 కొండలు అనడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాను. ఆ తరువాత నేను పాదయాత్ర చేశాను.వెంకటేశ్వరస్వామి అంటే ఓ అద్భుతం. తిరుమల వెళ్లి కొండెక్కితే ఓ గమ్మత్తు. మైమరచిపోతాం. తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాత సేవకు వెళ్తే వైకుంఠం ఇంత ప్రశాంతంగా ఉంటుందా అనిపిస్తుంది. అలాంటి స్ఫూర్తిని ఇచ్చే పవిత్రమైన ప్రదేశం, క్షేత్రం తిరుమల. అలాంటి పవిత్రమైన క్షేత్రం తిరుమలలో గత ఐదేళ్లు రాజకీయాలకు పునరావాసం. భక్తుల మనోభావాలకు విలువ లేదు. ప్రసాదంలో, నాణ్యతలో ఎక్కడికక్కడా అపవిత్రం చేశారు. భక్తులు ఎన్నోసార్లు ఆందోళన చేశారు. ముఖ్యమంత్రిగా కాదు, ఓ భక్తుడిగా చెబుతున్నాను. వెంకటేశ్వరస్వామి లడ్డూకు ప్రత్యేకత ఉంది. 300 ఏళ్ల నుంచి భక్తులు పవిత్రంగా స్వీకరిస్తున్నారు. నాణ్యతలేని సరుకులు ఎక్కడా వాడరు. ఇచ్చేవారు సైతం దేవుడికి అని పవిత్రమైన భక్తి భావనతో సరుకులు ఇస్తారు. మంచి వాసనతో లడ్డూనే కాదు జిలేబి, వడ, పొంగలి ఇలా దేనికదే ప్రత్యేకత ఉంటుంది. తిరుమల కొండపై భోజనం చేస్తే ఓ మంచి అనుభూతి కలుగుతుంది. ఎలాంటి పదార్థాలు వాడతారు, హెలికాప్టర్ తో సీడ్ బాల్స్ వేపించాను. 9 ఏళ్లు ఎప్పుడు వెళ్లినా సమీక్షలు చేపించి వివరాలు సేకరించాను. రాందేవ్ బాబాతో తిరుపతి ఆయుర్వేదాన్ని లింక్ చేసి మెడిసిన్ ప్లాంటింగ్ చేశాం. వెంకటేశ్వరస్వామి వద్ద ఎటు చూసినా ఆ చెట్లతో పచ్చదనం, ఆధ్యాత్మిక ఉంటుంది. తిరుమల లడ్డూకు చాలా డిమాండ్. 155 గ్రాముల లడ్డూ తయారీకి 40 గ్రాముల ఆవు నెయ్యి, 40 గ్రాముల శనగపిండి, ఇతర పదార్థాలతో చేయగా సువాసన వస్తుంది. జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ గా తిరుమల లడ్డూకు 2009లో పేటెంట్ పొందాం. ఇలాంటి పదార్థాన్ని మరెక్కడా ఉండదు. ఆ పవిత్రతను మనం కాపాడాలి. అలాంటి తిరుమల శ్రీవారి వద్ద ఇష్టానుసారంగా ట్రస్ట్ బోర్డ్ నియామకం గ్యాంబ్లింగ్ గా మారింది. 50 వరకు నామినేషన్లకు వెళ్తే హైకోర్టులో స్టే వచ్చే పరిస్థితి. తిరుమల కొండపై వ్యాపారం చేశారు. స్వామివారి టికెట్లు ఇష్టానుసారంగా అమ్మి సొమ్ముచేసుకున్నారు. గతంలో పవన్ కళ్యాణ్ సైతం పోరాటం చేశారు. మేం వెళితే అలిపిరి వద్దే ఆపితే నిరసన తెలిపామని గుర్తు చేశారు. అన్యమతస్తులకు టీటీడీలో ప్రాధాన్యం ఇచ్చారు. టీటీడీ ఛైర్మన్ లుగా నియమించారు. రాజకీయ పలుకుబడికి టీటీడీలో వినియోగించారు. వైసీపీ అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ పేరుతో కండీషన్ 18 పేరుతో 3 ఏళ్లు అనుభవం ఉండాలన్న దాన్ని 1 ఏడాదికి తగ్గించారు. డైరీ పెట్టిన ఏడాదిలోనే నెయ్యి సరఫరా చేపించారు. 4 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి చేయాలన్న నిబంధన ఉంటే, ఎవరైనా సరఫరా చేసేలా మార్చేశారు. 8 టన్నుల మార్కెట్ లో ఉత్పత్తి చేయాలన్న నిబంధన ఉంటే దాన్ని తొలగించాలి. 12 టన్నుల ఉత్పత్తిని 8 టన్నులుగా మార్చారు. 3 ఏళ్ల అనుభవం ఉండాలన్న నిబంధనను ఏడాదికి తీసుకొచ్చారు. రూ.250 కోట్ల కనీసం టర్నోవర్ ఉండాలన్న రూల్ ను రూ.150 కోట్లకు తగ్గించారని' సీఎం చంద్రబాబు వివరించారు.

## తిరుపతి లడ్డూ కాంట్రవర్సీలో ప్రధాని మోదీకి లేఖ

తిరుమల వెంకన్నకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్నారన్న వైఎస్ జగన్.. ఇలాంటి చర్యలతో దేవస్థానం ప్రతిష్టకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ సున్నితమైన అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. లేకపోతే దీర్ఘకాలంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని ప్రధానికి రాసిన లేఖలో వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకే టీడీపీ కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని వైఎస్ జగన్ లేఖలో ఆరోపించారు. తిరుమల ఆలయ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న చంద్రబాబును మందలించడంతో పాటుగా ఈ వ్యవహారంలో అసలు నిజాలు బయటపెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని వైఎస్ జగన్ కోరారు. తిరుపతి లడ్డూలపై చంద్రబాబు వ్యాఖ్యలతో హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయన్న వైఎస్ జగన్ టీటీడీ నెయ్యి సేకరణ విధానాలను సైతం లేఖలో వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణలో ప్రభుత్వం పాత్ర పరిమితంగా ఉంటుందన్న జగన్ ధర్మకర్తల మండలి పరిపాలనను చూస్తుందని చెప్పారు. టీటీడీ నెయ్యి సేకరణ ఈ- టెండరింగ్ విధానంలో జరుగుతుందన్న జగన్ టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎవరైతే తక్కువ ధరకు కోట్ చేస్తారో వారిని ఎంపిక చేస్తారన్నారు. సరఫరాదారుణ్ని ఎంపిక చేసిన తర్వాత బోర్డు సభ్యుల ఆమోదం కోసం పంపుతారని చెప్పారు. అలా ఆమోదించిన తర్వాత నెయ్యిని సరఫరా చేస్తారన్న వైఎస్ జగన్ తిరుమలకు వచ్చిన నెయ్యిని కూడా పరీక్షిస్తారని చెప్పుకొచ్చారు. ప్రతి ట్యాంకర్ నుంచి మూడు శాంపిళ్లను సేకరించి పరీక్షిస్తారనీ నాణ్యత నిర్ధారణ పరీక్షల్లో అన్నీ కుదిరితేనే నెయ్యిని అనుమతిస్తారని పేర్కొన్నారు.ఒక్క పరీక్షలో ఫెయిల్ అయినా కూడా ఆ ట్యాంకర్‌ను వెనక్కి పంపుతారన్న జగన్ ఇన్ని జాగ్రత్తల నడుమ తిరుమల లడ్డూ కల్తీ అయ్యే అవకాశమే లేదన్నారు. తమ పాలనలో 18 సార్లు ట్యాంకర్లను తిరస్కరించిన విషయాన్ని కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్న జగన్ ఈ వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకుని, ఆలయ ప్రతిష్ట దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

## జంతర్ మంతర్ వేదికగా
## బీజేపీని ఇరుకున పెట్టిన కేజ్రీవాల్

ఆపై కేజ్రీవాల్, సిసోడియా మరియు ఆప్ లోని నాయకులను జైలులో పెట్టడానికి కుట్ర పన్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసు పదేళ్లపాటు సాగుతుందని లాయర్లు చెప్పారు. ఈ మచ్చతో నేను బతకలేనని అందుకే నేను ప్రజల కోర్టుకు వెళ్తానని అనుకున్నాను. నేను నిజాయితీ లేనివాడినైతే మూడు వేల కోట్లు ఎగ్గొట్టి ఉండేవాడినని కేజ్రీవాల్ తెలిపారు. కేజ్రీవాల్ దొంగనా లేదా కేజ్రీవాల్‌ను జైలుకు పంపిన వారు ఎవరు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఐదు నెలలకు పైగా జైలు జీవితం గడిపిన తర్వాత సెప్టెంబర్ 13న తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్ దేశానికి సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, అధికారం లేదా పదవి కోసం కాదన్నారు. త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు తనకు అగ్ని పరీక్ష అని, తాను నిజాయితీపరుడని భావిస్తే ప్రజలు తనకు ఓటు వేయాలని, లేనిపక్షంలో వేయవద్దని కోరారు.

## జమిలీ ఎన్నికలకు బీఆర్ఎస్ అనుకూలమేనా.?

కాంగ్రెస్ పార్టీ జమిలీ ఎన్నికలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. విపక్షాలన్నీ కలిసి వస్తే జమిలీ ఎన్నికలను అడ్డుకుందామని పిలుపునిస్తోంది. ఇప్పుడు బీఆర్ఎస్ తాము కూడా జమిలీ ఎన్నికలకు వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీతో వాయిస్ కలిపే పరిస్థితి ఉండదు. అలాగని పూర్తి అనుకూలమా అంటే చెప్పలేకపోతున్నారు. రికార్డుల పరంగా ఇప్పటికి బీఆర్ఎస్ అనుకూలం. కానీ ఆ పార్టీ తన విధానాన్ని మార్చుకోవడానికి తనకు అవకాశం ఉంటుంది. కానీ ఇంకా డైలమాలోనే ఉన్నారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టినా లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరు. రాజ్యసభలో ఉన్న ఎంపీలు అప్పటి రాజకీయ పరిస్థితుల్ని బట్టి నిర్ణయం తీసుకుంది. రికార్డుల పరంగా బీఆర్ఎస్ అనుకూలత రాజకీయం పరంగా వ్యతిరేకత కనబరుస్తున్నారని అనుకోవచ్చు. అసలు విధానమేంటో సందర్భం వచ్చేదాకా ప్రకటించకపోవచ్చని భావిస్తున్నారు.

## ఒక్కో సింగరేణి కార్మికుడికి రూ.1.8 లక్షల నష్టం

బోగస్ అని సంస్థ లాభాల్లో 20 శాతం మాత్రమే పంచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

### - కాంగ్రెస్ అధికారంలో 20 శాతం లాభాలు మించలేదు

హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో సింగరేణి సంస్థ ఎన్నో విజయాలు సాధించిందని, ఎన్నో మైలురాళ్లు చేరుకుందన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు లాభాల్లో వాటా 20 శాతానికి మించలేదని కేటీఆర్ చెప్పారు. సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది సింగరేణిలో రూ.1,060 కోట్లు లాభాలు వచ్చాయి. ఆ ఏడాది అంటే 2014-15లో రూ.102 కోట్లకు పైగా సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ఇచ్చాం. అనంతరం సంస్థ మరింత అభివృద్ధి చెందగా 2018-19లో రికార్డు స్థాయిలో లాభాలొచ్చాయి. ఆ ఏడాది ఒక్కో సింగరేణి కార్మికుడికి 1 లక్ష చొప్పున బోనస్ అందించాం.

### - రూ.17 వేల నుంచి రూ.1.60 లక్షలకు పెంచామన్న కేటీఆర్

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు రూ.17 వేలు ఇస్తే పదేళ్లలో లాభాలు పెంచుతూ పోయి 2023 నాటికి ఒక్కో కార్మికుడికి 1.60 లక్షలు దసరా బోనస్ ఇచ్చాం. కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం కార్మికులకు ప్రకటించింది దసరా బోనస్ కాదు, అంతా బోగస్‌లా కనిపిస్తోంది. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి దసరా బోనస్ ప్రకారం సింగరేణి ఒక్కో కార్మికుడికి రూ.1.90 లక్షలు వస్తాయి. దాంతో వారికి రూ.1.80 నష్టం కలగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణిలో రూ.4,701కోట్ల లాభాలు వచ్చాయన్నారు. అందులో 33 శాతం వాటా కార్మికులకు ప్రకటించారు. అంటే రూ.1,551కోట్లను కార్మికులకు పంచాలి. ఆ లెక్కన చూస్తే ఒక్కో కార్మికుడికి రూ.3.70లక్షలు దసరా బోనస్ రావాలి. కానీ ప్రభుత్వం లక్షా తొంబై వేలు మాత్రమే బోనస్‌గా ప్రకటించింది.ప్రభుత్వం పంచింది కేవలం 16.2 శాతం లాభాల్లో వాటా, కాగా 33 శాతం లాభాలను కార్మికులను పంచామంటూ మభ్యపెడుతున్నారు. సింగరేణి ప్రాంతాల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే కార్మికులను చేసే న్యాయం ఇదేనా. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరణ దిశగా అడుగులే వేస్తోంది. అందుకు కాంగ్రెస్ సహకరిస్తోంది. బీఆర్ఎస్ మాత్రం కార్మికులకు అండగా నిలిచి సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని' కేటీఆర్ స్పష్టం చేశారు.

## తిరుమల లడ్డులో 'గుట్కా ప్యాకెట్'

గురి చేస్తుంది. ఇప్పటికే తిరుమల లడ్డూలో పందికొవ్వు, జంతువుతల కొవ్వు కలిసిన నెయ్యి వినియోగించారని రిపోర్టులలో తేలడంతో భక్తులు ఆందోళన చెందుతున్న వేళ ఇప్పుడు ఏకంగా గుట్కా పాకెట్ బయటపడడం మరింత ఆందోళన కలిగిస్తుంది. ఖమ్మంలోని గొల్లగూడెం పంచాయతీ కార్తికేయ టౌన్‌షిప్‌లో నివాసం ఉంటోన్న దొంతు పద్మావతి అనే మహిళ సెప్టెంబర్ 19వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లి వచ్చింది. వచ్చేటప్పుడు బంధువుల కోసం, ఇంటిపక్కల ఉన్న వారికి ప్రసాదం ఇవ్వడానికి లడ్డులను తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం (సెప్టెంబర్ 22న) రోజున లడ్డూ ప్రసాదాన్ని పంచేందుకు బయటకు తీసింది. లడ్డులో గుట్కా ప్యాకెట్ కనిపించేసరికి షాక్ కు గురైంది. అత్యంత పవిత్రంగా భావించే లడ్డులో జీడిపప్పు, కిస్మిస్ , యాలకులు ఉంటాయని అనుకున్న మహిళ గుట్కాప్యాకెట్ ఉండటం చూసి నివ్వేరపోయింది. గుట్కా ప్యాకెట్, చిన్న పొగాకు ముక్కలు కనిపించడంతో ఆమెతో పాటు ఇరుగుపొరుగు వారు ఒక్కసారిగా షాకయ్యారు. వెంటనే ఈ దారుణాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇది వార్తలలో నిలిచింది. దీనిపై హిందు సంఘాలు మండిపడుతున్నాయి.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చిరంజీవి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మెగాస్టార్ చిరంజీవికి అవార్డులు కొత్తేం కాదు. నంది అవార్డుల నుంచి పద్మ విభూషణ్ వరకూ ఎన్నో అవార్డులను ఆయన అందుకున్నారు. అయితే ఇంకోసారి తెలుగువారు గర్వించేలా చేశారు చిరంజీవి. తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి చిరంజీవి ఎక్కారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ చిరుకి అందజేశారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### -డాన్స్‌పై ఉన్న ఇష్టమే తనను ఇక్కడి వరకూ తీసుకొచ్చిందన్న

మెగాస్టార్ చిరంజీవి తన 45 ఏళ్ల సినీ ప్రస్థానంలో 156 సినిమాల్లో 537 పాటల్లో దాదాపు 24 వేలకు పైగా వివిధ డాన్స్ మూవ్‌మెంట్స్ చేశారు. ఇందుకు గానూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆయనకు చోటు దక్కింది. హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమీర్‌ఖాన్ చేతుల మీదగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు మెగాస్టార్ చిరంజీవికి ఈ రికార్డు ను అందించారు. చిన్న నాటి నుంచి తనకు డ్యాన్స్ అంటే ఎంతో ఇష్టమన్న చిరంజీవి చిన్నతనంలో రేడియోలో పాటలు వింటూ డాన్స్ చేసేవాడినని చెప్పారు.

ఆ తర్వాత ఎన్‌సీసీలో చేరిన తర్వాత రాత్రిళ్లు భోజనం ప్లేట్‌తో దరువేస్తూ డాన్స్ చేసేవాడినని నాటి రోజులను చిరంజీవి జ్ఞాపకం చేసుకున్నారు. డాన్స్ చేస్తూ పడి కాలుకు దెబ్బతగిలితే ఆ తర్వాత వేసిన స్టెప్పులునాగిని డాన్స్‌గా మారాయని చిరంజీవి చెప్పారు. సినిమాల్లోకి వచ్చిన మొదట్లో తనను సావిత్రి, రోజారమణి, నరసింహరాజు ప్రోత్సహించారని వారి ప్రోద్బలంతోనే ప్రాణం ఖరీదు సినిమాలో డైరెక్టర్ క్రాంతికుమార్ నా కోసం ఓ డ్యూయెట్ పెట్టి స్టెప్పులు వేయించడంతో తన ప్రయాణం ఇక్కడి వరకూ వచ్చిందన్నారు. పునాదిరాళ్లు సినిమాతో నా డ్యాన్స్ ప్రధాన ఆకర్షణగా మారిందన్నారు. నిర్మాత అశ్వనీదత్ అల్లు అరవింద్ ప్రతి సినిమాలో ఆరు పాటలు ఉండేలా చూసే వాళ్లని వారితో పాటు తనతో పనిచేసిన దర్శక నిర్మాతలకు, హీరోయిన్లకు, డ్యాన్స్ కొరియోగ్రాఫర్లకు చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.

### -చిరంజీవికి నేను అభిమానిని: అమీర్‌ఖాన్

ఈ కార్యక్రమానికి పిలవగానే వచ్చిన అమీర్‌ఖాన్‌కు చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమిర్ తాను చిరంజీవికీ పెద్ద అభిమానిని అని తెలిపారు. ఆయన ఈ కార్యక్రమానికి రావాలని రిక్వెస్ట్ చేస్తే తాను ఆర్డర్ వేయండన్నానని చిరుపై తన అభిమానాన్ని అమిర్ గుర్తు చేసుకున్నారు. చిరంజీవి ప్రతి పాటకు ప్రాణం పెట్టి డ్యాన్స్ వేస్తారని, ఆయన తన సోదర సమానులని అమిర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వనీదత్, రాఘవేంద్రరావుతో పాటు తెలుగు చిత్రపరిశ్రమ ప్రముఖులు పాల్గొన్నారు.

### - చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపిన సీఎంలు

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన చిరంజీవికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఇది తెలుగు వారి గర్వించదగ్గ అంశంగా పేర్కొన్నారు. చిరంజీవికి గిన్నిస్ బుక్‌లో చోటు లభించడం పట్ల శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిరంజీవి తన గ్రేస్‌తో తెలుగు సినిమాను మరో ఎత్తులకు తీసుకెళ్లడంతో తిరుగులేని కృషి చేశారని అన్నారు.

## ఇస్లామోఫోబియా,
## హిందూ ఫోబియా

పట్టుకుందని ఒవైసీ విమర్శించగా ఒవైసీనే హిందూ ఫోబియాతో బాధపడుతున్నాడని బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. పోలీసులు లేకపోతే 15 నిమిషాల్లో దేశంలోని హిందువులందరినీ హతమార్చుతానన్న వ్యక్తి హిందూఫోబియాతో బాధపడుతున్నట్టే కదా అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు

ఏనాడైనా ఒవైసీ బ్రదర్స్ కానీ, ఎంఐఎం కార్యకర్తలు కానీ వందేమాతరం గీతాన్ని ఆలపించారా? వాళ్లను ఆపుతున్న ఫోబియా ఏది? అని ప్రశ్నించారు. ఒక్కసారైనా ఒవైసీ హిందూ పండుగల్లో పాల్గొన్నారా, లేక, బొట్టు పెట్టుకుని హిందూ దేవతలకు నమస్కరించారా? అని బండి సంజయ్ నిలదీశారు.

## 4 నెలల్లో 4500 మంది ఫోన్లు ట్యాప్

వచ్చాయి. అయితే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న పలువురు సీనియర్ పోలీస్ అధికారులను అరెస్ట్ చేసి విచారిస్తుండగా కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పూర్తిగా రాష్ట్రంలోని పలువురు కీలక నేతలే టార్గెట్‌గా జరిగినట్టు బయటకు వచ్చింది. అప్పటి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరులు, స్నేహితులు, అనుచరుల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టుగా బయటికి వచ్చింది. వారితో పాటు అప్పుడు బీఆర్ఎస్‌లో కీలక నేతగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఫోన్‌తో పాటు, ఆయన గన్ మెన్, పీఆర్ఓ, సెక్యూరిటీ గార్డుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసినట్టుగా విచారణలో బయటకొచ్చింది. మొత్తంగా 4 నెలల్లో 4500 ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో 80 శాతానికి పైగా ఎయిర్ టెల్ కస్టమర్లే ఉన్నట్టు సమాచారం. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు 15 రోజుల ముందు కూడా కాంగ్రెస్‌కు చెందిన 190 మంది ఫోన్లను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ప్రణీత్ రావు ట్యాప్ చేయించినట్టుగా తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత ట్యాప్ చేసిన 340 జీబీకి చెందిన సమాచారాన్ని ప్రణీత్ రావు ధ్వంసం చేసినట్టు వెలుగులోకి వచ్చింది. ఇదిలా ఉంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో నిందితుడైన తిరుపతిరావు హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. ఇరుపక్షాల వాదనలు విని తీర్పును వాయిదా వేసింది. ఈ కేసులో ఇప్పటికే దర్యాప్తు పూర్తయినందున తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ తిరుపతి రావు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేశారు. కోర్టుకు సమర్పించిన కాల్‌డేటా ప్రకారం తిరుపతి రావు ఎలాంటి నేరానికి పాల్పడలేదని ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేయడం తప్ప ఎలాంటి తప్పు చేయలేదంటూ పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇప్పటికే తిరుపతి రావు నుంచి కావాల్సిన సమాచారం సేకరించినందున బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అయితే నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేసిన అధికారుల్లో తిరుపతి రావు ఒకరని స్పెషల్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సూచనల మేరకే ఫోన్ ట్యాపింగ్‌క పాల్పడ్డారని పీపీ తెలిపారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభాకర్ రావుతో కలిసి ఆధారాలను ధ్వంసం కూడా చేశారని ఆరోపించారు. కీలకమైన సమాచారాన్ని తగలబెట్టారని అలాంటి వ్యక్తికి ఈ దశలో బెయిల్ ఇవ్వొద్దని కోరారు. ఇరువైపులా వాదనలను విన్న న్యాయస్థానం తీర్పు వాయిదా వేసింది.

## కూకట్‌పల్లిలో హైడ్రా కొరడా

### - నల్ల చెరువు చుట్టూ నిర్మాణాల కూల్చివేత

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో హైడ్రా ఆధ్వర్యంలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఆదివారం (సెప్టెంబర్ 22) కూకట్ పల్లి నల్లచెరువులోని ఆక్రమణలు అన్నీ హైడ్రా ఆధ్వర్యంలో కూల్చేస్తున్నారు. నల్ల చెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలుగా ఉండేదని ఇందులో ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్‌లో ఏడు ఎకరాలు ఆక్రమణకు గురైనట్లుగా హైడ్రా అధికారులు గుర్తించారు. బఫర్ జోన్‌లోని నాలుగు ఎకరాల్లో దాదాపు 50కిపైగా పెద్ద పెద్ద భవనాలు, అపార్ట్ మెంట్లు నిర్మించినట్లుగా అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్‌లోని మూడు ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. అయితే, భవనాల్లో నివాసం ఉంటున్నందున వాటి జోలుకు పోకుండా దాదాపు 16 షెడ్లను హైడ్రా కూల్చివేసింది. కూల్చివేతలు జరుగుతున్నందున అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. హైదరాబాద్ చెరువులు, కుంటల పరిరక్షణ కోసం ప్రయత్నిస్తున్న హైడ్రా తాజాగా సంగారెడ్డి జిల్లాపై ఫోకస్ చేసింది. దీనికి సంబంధించి జిల్లాలోని అమీన్ పూర్ మండలంలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన భవనాలు, ఆక్రమణలను హైడ్రా అధికారులు శనివారం పరిశీలన చేశారు. కిష్టారెడ్డిపేటలో దర్గా పక్కన ప్రభుత్వ స్థలంలో నిర్మించిన 3 భవనాలను అధికారులు చూశారు. పూర్తి సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఆ తర్వాత పటేల్ గూడలోని సర్వే నెంబర్ 12లో ఇళ్లను, ఐలాపూర్ గ్రామ పరిధిలోకి వచ్చే కోర్టు పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు ఆరోపణలున్న భారీ అపార్ట్‌మెంట్లను, బీరంగూడ సంత పరిసరాల్లోని శంభునికుంటలోనూ ఆక్రమణలను హైడ్రా సిబ్బంది పరిశీలించారు. చెరువు విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్ల హద్దులను అధికారులు గుర్తించారు. పరిశీలన చేసిన తర్వాత మరుసటి రోజు ఉదయమే కూల్చివేత చర్యలను హైడ్రా అధికారులు మొదలుపెట్టారు.

## హైదరాబాద్‌లో ఎన్ఐఏ సోదాలు..
## ఉగ్రవాదిని వెంటబెట్టుకొని వచ్చి..!

జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు ఆదివారం హైదరాబాద్‌లో తనిఖీలు చేపట్టారు. సైదాబాద్ శంఖేశ్వర్ బజార్ గ్రీన్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. దాదాపు గంటపాటు సోదాలు నిర్వహించనట్లు తెలుస్తున్నది. ఆగస్టులో ఉగ్రవాది రిజ్వాన్ అబ్దుల్‌ను ఎన్ఐఏ అరెస్టు చేసింది. అతనికి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్‌తో సంబంధం ఉన్న మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా గుర్తించింది. రిజ్వాన్ అబ్దుల్ ఐసిస్ తరపున పుణే నుంచి కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడని తేలింది. అతన్ని ఢిల్లీలోని గంగాబక్ష్ మార్గ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ సమయంలో రిజ్వాన్ నుంచి 30 బోర్ పిస్టల్, 3 కాట్రిడ్జ్‌లు, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత రిజ్వాన్‌పై ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే రిజ్వాన్ తలపై రూ.3లక్షల రివార్డు ఉన్నది. అరెస్టు అనంతరం ఎన్ఐఏ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టింది. రిజ్వాన్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే హైదరాబాద్‌లో ఎన్ఐఏ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తున్నది. సైదాబాద్ శంఖేశ్వర్ గ్రీన్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో రిజ్వాన్ కొద్దినెలలు ఉన్నాడని ఎన్ఐఏ విచారణలో తేలింది. ఈ క్రమంలో అతన్ని తీసుకొని వచ్చి సోదాలు నిర్వహించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## తిరుమల లడ్డూ వివాదం.. స్పందించిన
## ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్



తిరుమల శ్రీవారి ప్రసాదం అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశంతో ఏపీలో రాజకీయాలు వేడెక్కాయి. తాజాగా ఈ అంశంపై ఆధ్మాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ స్పందించారు. ఈ ఘటన క్షమించరాదని.. హిందువులు తీవ్రంగా మనోవేదనకు గురయ్యారన్నారు. లడ్డూకే పరిమితం చేయకుండా మిగతా అన్ని పదార్థాలను తనిఖీ చేయాలన్నారు. 1857లో సిపాయిల తిరుగుబాటు ఎలా జరిగిందో చరిత్ర పుస్తకాల్లో చదివామని.. లడ్డూ కారణంగా హిందువుల మనోభావాలు ఎలా దెబ్బతిన్నాయో ఇప్పుడు చూస్తున్నామన్నారు. ఇందులో ప్రమేయం ఉన్నవారిని శిక్షించాలని, ఆస్తులను జప్తు చేసి.. వారందరినీ జైల్లో పెట్టాలన్నారు. మార్కెట్‌లో లభించే నెయ్యి సంగతేంటని ప్రశ్నించారు. ఆ నెయ్యిలో ఏం కలుస్తుందో ఎవరైనా తనిఖీ చేశారా? అన్నారు. ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ శాకాహారం అని పిలిచే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆలయ నిర్వహణ సాధువులు, ఆధ్మాత్యికవేత్తల పర్యవేక్షణలో ఉందా? లేదా? అనేది చూడాలన్నారు. కమిటీలో ప్రభుత్వం నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్నారు. ప్రధాన నిర్ణయాలు, ప్రతిదీ ఎస్‌జీపీసీ వంటి మతపరమైన బోర్డులు తీసుకోవాలన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన ఎన్‌డీయే లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో గత ప్రభుత్వం హయాంలో తిరుమలలో లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వినియోగించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. నెయ్యిలో జంతువుల కొవ్వులు ఉన్నాయని.. ప్రస్తుతం టీడీపీ హయాంలో స్వచ్ఛమైన నెయ్యిని వాడుతున్నామన్నారు. ఆలయంలోని ప్రతి వస్తువును శానిటైజ్ చేసినట్లు వివరించారు.

# ఎస్సారెస్పీ కాలువ నీళ్లు కన్నాల గ్రామంలోని ఇండ్లలోకి





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలం కన్నాల గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ పూడుక పెరిగిపోవడంతో ఎస్సారె- స్పీగా కాలువ నీళ్లు జంగిలి బుజ్జమ్మ జంగిలి రాధమ్మ వాళ్ళ నివాస గృహాల్లోకి ప్రవేశించాయి ఎస్సార్ ఎస్పీ అధికారులు ఇప్పటికైనా స్పందించి త్వరగా పూడిక తీసి పనులు మొదలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు ఎస్సారెస్పీ వాళ్లు పంటలు ఎండిపోతున్నాయి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నీళ్లు మాత్రం పంటలకు ఇవ్వరు ఇట్లా అడ్డగోలుగా నీటిని విడుదల చేస్తే అవి ఇండ్లలోకి చొరబడ్డాయి నీళ్లు ఇవ్వరు ఆ కాలువల పూడిక తీయరు మరి మీకు ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చే డబ్బులను లక్షల్లో జీతాలు ఎందుకు. ప్రజలను ఇప్పటికైనా పట్టించుకోండి వారి బాగోగులను చూడండి కన్నాల గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బిజెపి జిల్లా నాయకులు చిదురాల మధుకర్ రెడ్డి గుడిసె గట్టయ్య తోకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి బండి సంజయ్ కి మంథనిలో ఘన స్వాగతం పలికిన బిజెపి పార్టీ కార్యకర్తలు.




**మంథని ( ప్రశ్న న్యూస్)** కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ మొదటిసారిగా మంథని మీదుగా కాళేశ్వరం వెళ్లడం సందర్భంగా బిజెపి పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ఘన స్వాగతం పలికినారు. మంథని మండల పట్టణ బీజేపీపార్టీ శ్రేణులను ఆయన పలకరించడం జరిగింది. ఈ క్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతు మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ఆయనకు శాలువాతో సన్మానించి గజమాలవేసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.. ఈ సందర్భంగా వచ్చిన పార్టీ శ్రేణులకు ఆయన సభ్యత్వ నమోదు గురించి దిశా నిర్దేశంచేయడం జరిగింది. అనంతరం మహదేవ్పూర్ మండల ప్రధాన కార్యదర్శి మంథని రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించడానికి పార్టీ శ్రేణులతో బయలుదేరడం ఈ కార్యక్రమంలో కోరబోయిన మల్లికార్జున్ ఆరె ఓదెలు మహిళా కార్యకర్తలు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఫతుల్లాగూడ చెరువు ను సమగ్ర సర్వే చేయండి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ మండలం నాగోల్ పరిధి ఫతుల్లాగూడ చెరువు అబ్దుల్లాపూర్మెట్ మండలం తట్టి అన్నారం సర్వే నంబర్ 125లోని ప్లాట్లు ఫతుల్లా గూడ చెరువు ఎఫ్టీఎల్ పరిధికి సంబంధం లేదని ప్లాట్ల బాధితులు తెలిపారు. సదరు సర్వే నంబర్లోని 36 పట్లు ఫతుల్లాగూడ చెరువు 25 ఎఫ్ టీఎల్ పరిధిలోకి వస్తా నయని హైడ్రాకు కొంతమంది తప్పుడు సమాచారం ఇచ్చారని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆదివారం ప్లాట్ల బాధితులు మీడియాతో మాట్లాడారు. ఉప్పల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 36లో ఫతుల్లాగూడ చెరువు ఉంటుందని, దాని పక్కనే అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టిఅన్నారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 125 ఉంటుందన్నారు. అయితే, 30 ఏళ్ల కిందటే సుమారు 1 ఎకరాల 36 గుంటల్లో తామంతా ప్లాట్లు కోనుగోలు చేశామని తెలిపారు. ఫతుల్లాగూడకు చెందిన కొందరు కావాలనే అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ ప్లాట్లు కూడా చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని వస్తాయని తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ఎఫ్టీఎల్ పరి అధికారులు ఇచ్చిన రిపోర్టును చూపిస్తున్న ప్లాట్ల యజమానులు వాపోతున్నారు.ఇది ముమ్మాటికీ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్య పూరిత దోరణి తో తప్పుడు ప్రచారం జరుగుతోందని ఇప్పటికైన అధికారులు మా గోడు విని చెరువు సమగ్ర సర్వే చేయించాలని అధికారులను కోరారు. ఫతుల్లాగూడ చెరువు పరిధిలోకి 125 సర్వే నంబర్ రాదని అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ అధికారులు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. హైడ్రా అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి ఏదైనా నిర్ణయం తీసుకోవాలని కోరారు. తప్పుడు ఫిర్యాదులను నమ్మవద్దని తెలిపారు. తమ పిల్లల భవిష్యత్ కోసం 30 ఏళ్ల క్రితం ప్లాట్లను కొనుగోలు చేశామని ఆవేదన దన వ్యక్తం చేశారు. మరో సారి సర్వే నిర్వహించిన 30 కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

# అర్హులకే బ్యాక్ లాగ్ ఉద్యోగాలు ఇవ్వాలి

## దొడ్డిదారిన భర్తీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి భరత్



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో భర్తీ చేస్తున్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను అర్హులకే ఇవ్వాలని తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి భరత్ డిమాండ్ చేశారు.ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లో మీడియాతో మాట్లాడుతూ వివిధ శాఖలలో ఏర్పడిన ఖాళీలను నోటిఫికేషన్ వేసి భర్తీ చేయాల్సిన అధికారులు నిబంధనలు పాటించకుండా దొడ్డిదారిన నియమించడానికి సన్నహాలు చేస్తున్నారని ఆరోపించారు.దీనివల్ల నిరుద్యోగ యువతకు తీరని నష్టం చేకూరుతుందని,గతంలో కూడా నిర్మల్ మున్సిపల్ లో ఏకంగా 44 పోస్టులు భర్తీ చేయడం జరిగిందని పత్రికల్లో కూడా రావడం జరిగిందన్నారు.అలాగే కరీంనగర్ బీఆర్ఎస్ సోదరుని కూతురుకి తెలంగాణ జెన్కోలో ఎగ్జామ్ రాయకుండానే ఆమెకి %బాజు% పోస్ట్ ఇచ్చినట్లు జెన్కో ప్రభాకర్ రావుపై ఆరోపణలు అన్నా కూడా నేటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదన్నారు.ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటుంటే నాయకుల బంధువులకు మాత్రం ఎగ్జామ్ రాయకుండానే ఉద్యోగాలు ఇస్తున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు చెందాల్సిన పోస్టులను అనర్హులకు కట్టబెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం దొడ్డిదారిన జరిగే బ్యాక్ లాగ్ నియామకాలను అడ్డుకొని, నిరుద్యోగ యువతకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ,జిల్లాలలో దొడ్డి దారిన జరిగే నియామకాలను అడ్డుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శోభన్ బాబు, మొగిలి ,బంజారా గిరిజన సమైక్య రాష్ట్ర ఇంచార్జ్ శ్రావన్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ సుప్రభాత్ హోటల్లో దారుణం

## ఇడ్లీ తిందామని వెళ్తే సాంబార్లో పొడుగాటి ప్లాస్టిక్ వైర్లు ప్రత్యక్షం

## ఇందులో భోజనం చేస్తే నాసిరక ఆహార పదార్థాలతో ఆరోగ్య సమస్యలు

## ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే హోటల్ ను సీజ్ చేయాలని విన్నపం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) హబ్సిగూడ చౌరస్తాలో గల సుప్రభాత్ హోటల్ లో ఆదివారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. సుమారు 5 మంది కస్టమర్లు ఉదయం టిఫిన్ చేద్దామని ఇడ్లీ ఆర్డర్ చేయగా పొడుగాటి ప్లాస్టిక్ తాడు సాంబార్లో ప్రత్యక్షమైంది. ఇదేమిటని హోటల్ నిర్వాహకులను కస్టమర్లు ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ దాటవేశారు. హోటల్ యజమాని పట్టించుకోకుండా బిల్లు కట్టి వెళ్ళండి అని కస్టమర్లపై దురుసుగా ప్రవర్తించాడు. దీనిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. మేడ్చల్ జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే హబ్సిగూడ చౌరస్తాలో ఉన్న సుప్రభాత్ హోటల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సీజ్ చేయాలని కోరుతున్నారు.

# బడంగ్ పేట్ లో జగన్ దిష్టిబొమ్మ దగ్ధం



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) కలియుగ వైకుంఠం, శ్రీవెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలలో లడ్డు తయారీపై నెలకొన్న వివాధం చిలికి చిలికి గాలివానగా మారింది. అత్యంత పవిత్రమైన స్వామివారి లడ్డు ప్రసాధం తయారీలో జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యిని వాడి తిరుమల పవిత్రతను మంట గలిపి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన సంఘటనలో ఆందోళనలు ఉధృతమవుచున్న సమయంలో బడంగ్ పేట్ చౌరస్తాలో జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న పలువురు నాయకులు మాట్లాడుతు ఇది హైదవమతంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజాలను నిగ్గుతేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

# దూరంగా ఉంటుందన్న కోపంతో.. మహిళా సహోద్యోగి, ఆమె పెరెంట్స్‌ను కత్తితో పొడిచిన వ్యక్తి




న్యూఢిల్లీ: తనతో మాట్లాడకుండా దూరంగా ఉంటుందన్న కోపంతో మహిళా సహోద్యోగి, ఆమె పెరెంట్స్‌పై ఒక వ్యక్తి దాడి చేశాడు. కత్తితో వారిని పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆ ముగ్గురూ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. రాజౌరి గార్డెన్ ప్రాంతంలోని ఓ సెలూన్‌లో 21 ఏళ్ల అభిషేక్, ఒక మహిళ పని చేస్తున్నారు. అయితే స్నేహితురాలైన ఆమె ఇటీవల అతడితో మాట్లాడకపోవడంతోపాటు దూరంగా ఉంటున్నది.కాగా, ఆ మహిళ తీరు పట్ల అభిషేక్ ఆగ్రహం చెందాడు. శనివారం ఉదయం 9 గంటలకు ఖ్యాలా ప్రాంతంలోని ఆమె ఇంటికి వెళ్లాడు. వెంట తెచ్చిన కత్తితో ఆ మహిళపై దాడి చేసి పొడిచాడు. కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నించిన ఆమె తల్లిదండ్రులపై కూడా కత్తితో దాడి చేసి పారిపోయాడు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కత్తి పోటు వల్ల గాయపడిన మహిళ, ఆమె తల్లిదండ్రులను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు

# విద్యుత్ లైన్‌మెన్‌పై తేనెటీగల దాడి.. మరో ముగ్గురికి కూడా గాయాలు



భూపాలపల్లి : విద్యుత్ లైన్‌మెన్‌తోపాటు మరో ముగ్గురిపై తేనె టీగలు దాడి చేయడంతో గాయాలైన ఘటన భూపాలపల్లి పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం.. పట్టణంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తి స్తున్న తుల అనిల్ ఆదివారం బాంబులగడ్డ సమీపంలో విద్యుత్ వైర్లను సరిచేస్తున్న క్రమంలో తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతనితోపాటు ఉన్న ముగ్గురిపై కూడా తేనెటీగలు దాడిచేయగా అక్కడే ఉన్న స్థానికులు వీరిని భూపాలపల్లి పట్టణంలోని ఒక ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం దవాఖానలో వారు చికిత్స పొందుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విసుర్రాయిపై పప్పు విసురుతూ, జల్లెడతో గోధుమలు చెరుగుతూ.. బీహార్ మాజీ సీఎం రబ్రీదేవి



బీహార్ రాష్ట్రంలో ఎప్పుడూ ఆసక్తికర రాజకీయాలు నడుస్తుంటాయి. ముఖ్యంగా ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ తోపాటు ఆయన కుటుంబసభ్యులకు సంబంధించిన అంశాలు వైరల్‌గా మారుతుంటాయి. తాజాగా లాలూ కుమారుడు తేజస్వి యాదవ్ తన తల్లి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవి కి సంబంధించిన ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.సోషల్ మీడియాలో రబ్రీదేవి వీడియోను చూసిన వారంతా రకరకాలుగా తమ స్పందనను తెలియజేస్తున్నారు. ఈ వీడియోలో రబ్రీదేవి సాధారణ బీహారీ మహిళలా కనిపిస్తున్నారు. విసుర్రాయితో పప్పులు విసురుతూ, గోధుమలను జల్లెడ పడుతూ, వాటిని శుభ్రం చేస్తూ ఉన్నారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన తేజస్వి యాదవ్.. 'జీవితాన్ని నడిపించేది తల్లి.. ఆశ, నమ్మకం, ప్రేమలకు ప్రతిబింబం తల్లి..' అని క్యాప్షన్ ఇచ్చారు. ఈ వైరల్ వీడియోను చూసిన ఓ నెటిజన్.. 'కుటుంబం, అధికారం రెండింటినీ ఎలా నడపవచ్చో ప్రపంచానికి చాటి చెప్పిన తల్లి ఆమె' అని కామెంట్ చేశారు. 'మీరు బీహార్ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను ఏకకాలంలో చూపించారని' మరో నెటిజన్ రాసుకొచ్చారు. రబ్రీ దేవి పప్పు విసిరిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా వీక్షించవచ్చు.

# సిరిసిల్ల జిల్లాలో నాటు బాంబుల తయారీదారు అరెస్ట్



కోనరావుపేట,: నాటు బాంబులను తయారు చేస్తున్న వ్యక్తితోపాటు జంతువులు, వణ్యప్రాణులను వేటాడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. 24 గంటలు గడువక ముందే పోలీసులు కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ముడికె మల్లేశం అనే రైతుకు చెందిన బర్రె నాటు బాంబు కొరుకగా అది పేలడంతో ప్రాణాలు కోల్పోయింది. దీంతో సదరు వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.అదే గ్రామానికి చెందిన పిట్టల రాజలింగం అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా నాటు బాంబులను తయారు చేస్తూ విక్రయిస్తున్నాడు. ఇటీవల సిరిసిల్ల రూరల్ మండలం చిన్న బోనాలకు చెందిన పడిగె లస్మయ్య, తుమ్మల కనుకరాజు, సర్దాపూర్‌కు చెందిన మొగిలి అంజయ్య అతని వద్ద నాటు బాంబులు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో వీరంతా వారివారి అటవీ ప్రాంతాల్లో నాటుబాంబులను గొర్రె పేగులకు చుట్టి జంతువులకు ఎరవేసి ఉంచుతున్నారు. దీంతో అటవీ జంతువులు వాటిని కొరికితే పేలడంతో అక్కడికక్కడే మృతి చెందగా, వాటి ద్వారా వచ్చే మాంసాన్ని గుట్టుచప్పుడు కాకుండా విక్రయించి డబ్బులు సంపాదిస్తున్నారు. ఇటీవల సర్దాపూర్‌కు చెందిన మొగిలి అంజయ్య పల్లిపిండిలో నాటుబాంబును ఉంచి ధర్మారం శివారులో ఎరవేసి ఉంచాడు. ఈ క్రమంలో అటుగా వెళ్లిన ముడికె మల్లేశం బర్రె బాంబును కొరికి మృతిచెందింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో భాగంగా రాజలింగం వద్ద 7 నాటుబాంబులు, తయారు చేసే గన్ పౌడర్, రూ.2 వేలు, పడిగె లస్మయ్య వద్ద 10 నాటు బాంబులు, తుమ్మల కనుకరాజు వద్ద 10 నాటుబాంబులు స్వాధీనం చేసుకుని ముగ్గురిపై బీఎన్ఎస్, ఎక్స్‌ప్లోజివ్స్, వన్యప్రాణుల చట్టం ప్రకారం కేసు నమోదు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే, సిరిసిల్ల పోలీసులు సర్దాపూర్‌కు చెందిన మొగిలి అంజయ్యను పట్టుకుని 40 నాటు బాంబులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# మూసీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత.. వరదలో చిక్కుకున్న పశువుల కాపరులు



**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్ష్యం పశువుల కాపరుల ప్రాణాల మీదకు తెచ్చింది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా అధికారులు మూసీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడంతో పశువుల కాపరులు వరదలో చిక్కుకుపోయారు. వివరాల్లోకి వెళ్తే..నల్లగొండ జిల్లా కేతపల్లి మండలం భీమారం గ్రామం లోని మూసి వాగులో ఒక్కసారిగా నీరు చుట్టుముట్టడంతో మధ్యలో పశువుల కాపరులు చిక్కుకుపోయారు. వరదలో ఇరవై బర్రెలు కొట్టుకుపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పశువుల కాపరులను ప్రొక్లెయినర్ సాయంతో బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శుక్రగ్రహంపై గ్రహాంతరవాసుల జీవం..?


సూర్యమండలంలో కేంద్రమైన భానుడికి దగ్గరగా ఉన్న రెండవ గ్రహం శుక్రుడు. చంద్రుడి తరువాత శుక్రగ్రహం కూడా రాత్రివేళ ఆకాశంలో ప్రకాశవంతంగా వెలుగులు పంచగలుగుతుంది. సూర్యుడి చుట్టు ఒకసారి తిరగడానికి శుక్రగ్రహానికి 224.7 రోజులు పడుతుంది. ఆకారం, ద్రవ్యరాశి, సూర్యుడి నుండి దూరం మరియు సంఘటనలలో శుక్రగ్రహం మరియు భూగ్రహం ఒకేలా ఉన్నందున శుక్రుడిని భూమి 'సోదర గ్రహం (సిస్టర్ ప్లానెట్)' అంటారు. భూగ్రహం కోట్ల జీవులకు నెలవుగా ఉంది. శుక్రగ్రహంపై కూడా జీవుల ఉనికి ఉందనే ఆధారాలను 14 సెప్టెంబర్ 2020 రోజున అంతర్జాతీయ ఖగోళ శాస్త్రవేత్తల జట్టు వ్యక్తం చేసింది. శుక్రగ్రహం వాతావరణంలో ఆసక్తికలించే అరుదైన రసాయన అణువు "ఫాస్ఫీన్" ఉందని గుర్తించారు. సాధారణంగా జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఫాస్ఫీన్ ఉండడంతో శుక్రుడిపై 'గ్రహాంతరవాసులు లేదా ఏలియన్స్ లేదా ఎక్స్ట్రా టెరెస్టియల్ జీవులు' ఉండవచ్చనే దిశలో పరిశోధనలు సాగుతున్నాయి. ప్రత్యక్షంగా శుక్రుడిపై జీవి ఉనికి గుర్తించినప్పటికీ, దాని వాతావరణంలోని ఆమ్ల మేఘాల సమీపాన రసాయన ఫాస్ఫీన్ ఉండడం ఆశ్చర్యాన్ని మరియు ఆసక్తిని రేకెత్తిస్తున్నదని పరిశోధకులు అంటున్నారు. భూమిపైన ఫాస్ఫీన్‌ను బ్యాక్టీరియా లేదా అసాధారణ పరిస్థితుల మధ్య పరిశ్రమలు మాత్రమే ఉత్పత్తి చేయగలవు. జీవులు మాత్రమే ఉత్పత్తి చేయగల ఇలాంటి రసాయన అణువులను శుక్రగ్రహ వాతావరణం కలిగి ఉండటమే ప్రాణుల ' జీవ-సంతకం (బయో-సిగ్నేచర్)' వైపుకు మన దృష్టిని ఆకర్షిస్తున్నాయి. శుక్రగ్రహ జీవుల ఉనికి పట్ల లోతైన అన్వేషణ చేస్తున్న అమెరికాలోని యంఐటి మాలిక్యులార్ ఆస్ట్రోఫిజిస్ట్ 'క్లార సౌసా-సిల్వా' అభిప్రాయం ప్రకారం ఫాస్ఫీన్ ఉనికి మరే ఇతర పద్ధతిలో తయారుకాదని, ప్రాణులకు మాత్రమే దీనిని ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుందనే వాదన వినిపిస్తున్నారు. శుక్రగ్రహ ఉపరిత వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, కాని గ్రహ ఉపరితలానికి 50 కిమీ ఎత్తున ఉన్న పొరలలో సాధారణ ఉష్ణోగ్రతాపీడనాలతో పాటు సల్ఫ్యూరిక్ ఆమ్లం, కార్బన్‌డైఆక్సైడ్ మరియు స్వల్ప నీటి ఆవిరి ఉండడంతో సహ సూర్యరశ్మి తీవ్రత తక్కువగా నమోదవుతుందని తెలుపుతున్నారు.

ఈ వాతావరణ పరిస్థితులలో ప్రాణులు ఉండే సంభావ్యతలను కొట్టిపారేయలేమని నిర్ధారణకు వస్తున్నారు. ఇలాంటి పరిశోధనా ఫలితాలు అమెరికా 'నాసా' శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించి మరింత లోతైన పరిశోధనలను చేసే అవకాశం ఉంటుందని అంటున్నారు. రాబోయే రోజుల్లో శుక్రగ్రహం పైకి వెళ్ళగలిగే రోవర్ మిషన్లు కార్యరూపం దాల్చి, అక్కడి సాంపుల్స్ తేగలిగితే ఈ విషయంలో మరింత స్పష్టత రానుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఫాస్ఫీన్ వాయువు విషపూరితమైనదని, రసాయన ఆయుధాల తయారీలో వాడుతారని మనకు తెలుసు. అసాధారణ పరిస్థితులలో మాత్రమే పరిశ్రమలలో తయారు చేయగల దుర్వాసనగల ఫాస్ఫీన్ అణువులో ఫాస్పరస్ పరమాణువుతో మూడు హైడ్రోజన్ పరమాణువుల కలిసి బంధాలు ఏర్పరచుకొని పిరమిడ్ ఆకృతితో ఫాస్ఫీన్ (%ూ౧%3) ఏర్పడుతుంది. శుక్రుడిపై గ్రహాంతరవాసులు ఉన్నారనే రుజువులు ఖచ్చితంగా లేకపోయినా ఫాస్ఫీన్ వాయు ఉనికి ద్వారా జీవం ఉందనే వాదన బలపడుతోంది. ఈ ఆసక్తికర అంశాన్ని లోతైన పరిశోధనలతో సత్వరమే శుక్రగ్రహంపై జీవ-సంతకం నిర్ధారించబడాలని అందరం ఆశిద్దాం.

# చాలా 'పెద్దమ్మ'





మొక్కితే కరుణిస్తుంది. కోరితే వరమిస్తుంది. ప్రదక్షిణ చేస్తే నీడ్కె నిలుస్తుంది. జూబ్లీహిల్స్ పెద్దమ్మ... మనసున్న తల్లి! ఆలయ ఆవరణలో కాలుపెట్టగానే అమ్మ ఒడికి చేరినంత నిశ్చింత! మహిషాసురుడనే రాక్షసుడు ముల్లోకాల్నీ పీడించేవాడు. యజ్ఞయాగాదుల్ని నాశనం చేసేవాడు. రుషి పత్నుల్ని చెరబట్టేవాడు. ఇంద్రాదులను తరిమి కొట్టేవాడు. త్రిమూర్తులు కూడా ఆ ధాటికి తట్టుకోలేకపోయారు. 'పాహిమాం' అంటూ శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని ఆశ్రయించారు. మహిషుడేం సామాన్యుడు కాడు. మహా బలవంతుడు. అందులోనూ, వరగర్వంతో విర్రవీగుతున్నాడు. మహాశక్తి ముందు రాక్షసశక్తి చిన్నబోయింది. అంతిమ విజయం అమ్మవారిదే! ఆ సుదీర్ఘ పోరాటంలో అలసి సొలసిన మహాశక్తికి కాస్తంత విశ్రాంతి అవసరమనిపించింది. దుర్గమమైన అడవుల్లో...బండరాళ్ల మధ్య కొద్దిరోజులు సేదతీరింది. అదే...జూబ్లీహిల్స్‌లో ప్రస్తుతం పెద్దమ్మ దేవస్థానమున్న ప్రాంతమని స్థానిక ఐతిహ్యం. 'పెద్దమ్మ' అన్న మాట ఏ పురాణాల్లోనూ కనిపించదు. ఏ స్తోత్రాల్లోనూ వినిపించదు. ముగ్గురమ్మల మూలపుటమ్మె.. కడు పెద్దమ్మ! ఏడు ఎకరాల ఆవరణలో విస్తరించిన ఆధ్యాత్మిక క్షేత్రం...జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడి! హైదరాబాద్ నాలుగు వందల సంవత్సరాల ప్రాచీన నగరం. భాగ్యనగర నిర్మాణానికి చాలా చాలా ముందే ...ఆమాటకొస్తే, వేల సంవత్సరాల క్రితమే జూబ్లీహిల్స్ ఆదిమతెగలకు ఆవాసంగా ఉండేదంటారు. వేటే జీవనంగా బతికే ఆ అమాయకులు తమ కులదేవత పెద్దమ్మ తల్లిని భక్తితో కొలిచేవారు.మంచి జరిగితే, నైవేద్యాలిచ్చి అమ్మ సమక్షంలో సంబరాలు జరుపుకునేవారు. చెడు జరిగితే, జంతు బలులతో తల్లికి శాంతులు జరిపించేవారు. కాలప్రవాహంలో ఆ తెగలు అంతరించిపోయాయి. జూబ్లీహిల్స్ అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారింది. కానీ, అలనాటి అమ్మతల్లి ఆనవాళ్లు మాత్రం మిగిలాయి. రెండున్నర దశాబ్దాల క్రితం దాకా.. ఇక్కడో చిన్న ఆలయం ఉండేదట. ఎవరైనా వచ్చి వెలిగిస్తే దీపం వెలిగేది, లేదంటే లేదు. ఆ సమయంలో... రాత్రిళ్లు అమ్మ అడుగుల సవ్వడులు వినిపించేవని స్థానికులు చెబుతారు. భక్తులకు కల్లో కనిపించి ... తనకో ఆలయాన్ని నిర్మించమని ఆదేశించిందట.

**పీజేఆర్ చొరవతో...** కాంగ్రెస్ దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డికి అమ్మవారంటే మహా భక్తి. తల్లి ప్రేరణతో ఆయన ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. 1993లో ప్రారంభమైన నిర్మాణం ఏడాదికల్లా పూర్తయింది. హంపీ విరూపాక్ష స్వామి చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఐదు అంతస్తుల ఎత్తులో గర్భగుడి, ఏడంతస్తుల్లో రాజగోపురం, గణపతి - లక్ష్మీ - సరస్వతి ఆలయాలు ప్రాణంపోసుకున్నాయి. నిజానికి, ప్రభుత్వం అప్పట్లో ఇక్కడ ఉన్నతాధికారుల నివాస సముదాయాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. పీజేఆర్ ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. పట్టుబట్టి .. అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. పెద్దమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రులు, శాకంబరి ఉత్సవాలు, ఆషాఢ బోనాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి మంగళవారం నాగదోష పూజలు చేస్తారు. మాఘశుద్ధ పంచమి నుంచి సప్తమి వరకు వార్షిక రథోత్సవం కన్నులపండువగా జరుగుతుంది. మంగళ శుక్రవారాల్లో పదిహేనువేల మందీ, పర్వదినాల్లో లక్ష మందీ అమ్మవారిని దర్శించుకుంటారు.

# ధర్మ సూత్రధారీ హే మురారీ



'కృష్ణస్తు భగవాన్ స్వయమ్'... కృష్ణుడే పరమతత్త్వం... చరమ లక్ష్యం... ఆయన గురించి చదవడం, చెప్పడం, పాడడం, వినడం... అన్నీ అపురూపమైన అనుభవాలే. 'నీలో లేని చోద్యాలు ఈ ప్రపంచంలో ఏం ఉంటాయి?' అని అక్రూరుడన్నా... 'అటువైపు కృష్ణుడున్నాడు... ఇటువైపు ఎవరున్నారు' అని సంజయుడు హెచ్చరించినా... అవన్నీ పరమాత్మ విరాట్‌రూపాన్ని విశదీకరించే ఉదాహరణలే... క్రియ, బోధ కలగలిసిన అద్భుత తత్త్వం ఆయనది... యుగావసరాలకు అన్వయించుకోదగ్గ మహాగాథ శ్రీకృష్ణుడిది.భక్తుల కోర్కెలు తీర్చే క్రమంలో భగవంతుడు రెండు రకాల విధానాలను అనుసరిస్తాడు. సర్వం తానే స్వయంగా నిర్వహించి, తనపై మనకున్న నమ్మకాన్ని పెంచుకోవడం మొదటి పద్ధతి. మన ప్రయత్నంలో రహస్యంగా సహకరించి, మనపై మనకు నమ్మకాన్ని పెంచి విజేతలుగా తీర్చిదిద్దడం రెండో పద్ధతి. ఇందులో మొదటి దాన్ని దైవికం అని, రెండోదాన్ని పౌరుషం అని శాస్త్రం నిర్వచించింది. పరమాత్మ ప్రతి అవతారంలో ఏదో ఒకమార్గాన్నే ఎంచుకున్నాడు. కానీ కృష్ణావతారంలో మాత్రం రెండు విధాలుగానూ మనకు ఆయన దర్శనమిస్తాడు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణల్లో భాగవతంలోని కృష్ణుడు ఎవరి సహాయాన్నీ కోరలేదు. స్వయంగా తానే అవతార లక్ష్యం దిశగా సాగిపోయాడు. భారతంలోని కృష్ణుడు మాత్రం రెండో పద్ధతి అనుసరించాడు. చేసిందంతా తానే అయినా ఘనతను మాత్రం పూర్తిగా పాండవుల పరం చేశాడు. వారిని విజేతలుగా నిలబెట్టాడు. భాగవత కృష్ణుడు విశేష రసజ్ఞ మనోజ్ఞ మూర్తి. భారత కృష్ణుడు అసాధారణ అలౌకిక ప్రజ్ఞానిధి. కృష్ణ కథలో ఈ రెండూ విభిన్న కోణాలు. ఈ రెండు రకాల పాత్రల స్వభావాలు విభిన్నమైనవి, అదే సయమంలో సర్వసమగ్రమైనవి.

**అదే కృష్ణమాయ!** భాగవత కృష్ణుడి బాల్యచేష్టలు ముగ్ధమోహనాలు. అదే సమయంలో లోకకల్యాణాలు. పసిబాలుడు భయంకర రాక్షస మూకలను మట్టుబెట్టినప్పుడు జనం నివ్వెరపోవడం సహజం. అవతార పురుషుడిగా అనుమానించడం సాధారణం. అలాంటి వారిని చిలిపి చేష్టల ముసుగులో ముంచేసేవాడు. ఇది లోకం దృష్టికి సమ్మోహనకరంగా, అదే సమయంలో లోచూపునకు సంక్లిష్టభరితంగా కనిపించేది. గోపబాలురకు చెలికాడిగా, గోపికలకు వెన్నెల వేలుపుగా ఆటపాటలతో అలరించిన అపూర్వ ఘట్టాలను అనుశీలించేటప్పుడు మనం కూడా వారిలా మారిపోవడాన్నే కృష్ణమాయ అంటారు. రమణీయ రసానుభూతులు పంచడంతో పాటు రాక్షస సంహారం కూడా ఆయన చేశాడు. ఒక పురాణ పురుషుడి సర్వసమగ్ర వ్యక్తిత్వానికి ఇది గొప్ప ఉదాహరణ.

**సుస్థిర పాలన కోసం...** భారత కృష్ణుడు ధీరోదాత్తుడు, రాజనీతిజ్ఞుడు, వ్యూహనిర్మాణ చతురుడు, స్ఫూర్తిప్రదాత, మహానేత. ఆయన అవతరించే సమయానికి లోకంలో పరిస్థితులు విషమంగా ఉన్నాయి. కంస, జరాసంధ, కాలయవన, నరక, శిశుపాల, దుర్యోధనాది స్వార్థ పరుల చేతుల్లో అధికారం, సంపద ఖైదీలయ్యాయి. ఇవన్నీ దుష్టుల చేతుల్లో ఉన్నప్పుడు సామాజిక పరిస్థితులు కూడా దయనీయంగా ఉంటాయి. ధర్మంలేని చోట భద్రత, నీతిలేని చోట మనశ్శాంతి ఉండవు. అలాంటి రాజుల చేతుల్లోనుంచి ప్రజలను రక్షించాలి. సువ్యవస్థను స్థాపించాలి. రాజ్యం చిన్నచిన్న ముక్కలుగా చీలిపోయి ఉంది. అరాచకం, అనైక్యత పెరిగిపోయాయి. ఆ దుస్థితిని, క్లిష్టతను పారదోలేందుకు కేంద్ర రాజ్య వ్యవస్థను ఊహించిన, నిర్దేశించిన అద్భుత రాజనీతిజ్ఞుడు శ్రీ కృష్ణుడు.ధర్మం తప్పిన రాజులందరినీ స్వయంగానో, పాండవుల చేతనో తుదముట్టించాడు. తాను రాజ్యాధికారం కోరుకోకుండా ధార్మిక చింతనాశీలురను పాలకులుగా ఎంచి, రూపొందించి సుపరిపాలనా కేంద్ర వ్యవస్థను నిర్మించాడు. ధర్మజుని నాయకునిగా తీర్చిదిద్దిన నాయక నిర్ణేత శ్రీకృష్ణుడు.

**యుద్ధం కూడా యజ్ఞమే!** భగవద్గీత ఆవిర్భావం కూడా ఈ యుగావసరమే. అడవిలో ముక్కు మూసుకుని కూర్చున్న సర్వసంగపరిత్యాగి తన శిష్యులకు ఏకాంతంగా నూరిపోసిన ధర్మోపదేశం కాదిది.. పద్దెనిమిది అక్షౌహిణల మహాసైన్యం యుద్ధరంగంలో మోహరించి, కయ్యానికి కాలుదువ్వుతున్న ఉత్కంఠ స్థితి. తాత్కాలిక నిర్వేదానికి గురై ధర్మసంకటంలో పడిన మహాయోధుణ్ణి కార్మోన్ముఖుణ్ణి చేసేందుకు ప్రవచించిన ఉపదేశం. ఈ లోకానికంతటికీ వర్తించే ధీరవచనం. గీతాచార్యుడిగా శ్రీకృష్ణుడి వ్యక్తిత్వం శిఖరసమానమైంది. ఆయుధాన్ని పట్టనని ప్రకటించిన శ్రీకృష్ణుడు, భీమార్జునులను ఆయుధాలుగా మలుచుకుని కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని సాగించాడు. యుద్ధాన్ని క్రతువు అన్నాడు పరమాత్మ. క్రతువు అంటే యజ్ఞం. 'న మమ' అనుకోవడం యజ్ఞంలో ప్రధానాంశం. 'నాది కాదు' అని ఆ మాటకు అర్థం. ఏం చేసినా, ఏం పొందినా 'న మమ' అనే భావనతో ఉండడం యోగి లక్షణం. అహంకార, మమకారాలను ఆహుతి చేసే మహోన్నత పరిణిత త్యాగశీలతనే కృష్ణుడు కర్మయోగం పేరిట అర్జునుడికి బోధించాడు. అది ఎప్పటికీ, సర్వమానవాళికీ అనుసరణీయం. కృష్ణా! ఓ మాట అడుగుతాను. నిజం చెబుతావా...? మనం ఆపదలో ఉన్నప్పుడు అడగకపోయినా వచ్చి మనకు సాయం చేసేవాడే స్నేహితుడని నువ్వే చెప్పావు కదా. మరి పాండవులు అన్ని కష్టాల్లో కూరుకుపోయినప్పుడు నువ్వేం చేస్తున్నావు? నువ్వు చెబితే ధర్మరాజు జూదం ఆడేవాడు కాదు కదా? లేదా నువ్వే ధర్మరాజు పక్షాన ఆడి అతడిని గెలిపించవచ్చుకదా. మరి నువ్వెందుకు అలా చూస్తుండిపోయావు? అంటూ నేరుగా కృష్ణుడినే అడిగాడు ఉద్ధవుడు. మరొకరైతే కృష్ణుడిని ఈ ప్రశ్న అడగటానికి కూడా ధైర్యం చేసేవారు కాదు. కానీ, ఇక్కడ అడిగినవాడు ఉద్ధవుడు. కృష్ణుడికి పరమ ప్రాణమిత్రుడు. రూపంలో కూడా అచ్చం కృష్ణుడిలాగా ఉండేవాడు.ఎంతటి ప్రాణమిత్రుడంటే నిద్రలో కూడా కృష్ణుడి పేరునే కలవరించేవాడు. అంతటి మిత్రుడు అడిగేసరికి శ్రీకృష్ణుడు కూడా మొహమాటం లేకుండా సమాధానం చెప్పాడు. ఉద్ధవా! విజయం ఎప్పుడూ వివేకవంతుడినే వరిస్తుంది. దుర్యోధనుడు వివేకవంతుడు. అందుకు ఆటలో నైపుణ్యం ఉన్న శకునితో తన ఆట ఆడించాడు. ధర్మరాజు మాత్రం తానే ఆట ఆడాలని అనుకున్నాడు. పైగా నేను అటువైపు రాకూడదని కోరుకున్నాడు. అందుకే అతడు పిలిచేవరకు రాకూడదని నిశ్చయించుకున్నా. పిలిస్తే మాత్రం తప్పకుండా వెళ్లేవాడిని అన్నాడు. అంటే కృష్ణా! తీవ్రమైన ఆపదల్లో కూరుకుపోయి పిలిస్తే గానీ రావా అంటూ మరోప్రశ్న వేశాడు ఉద్ధవుడు. మిత్రమా! జీవితంలో ప్రతిదీ కర్మానుసారమే జరుగుతుంది. నేను పక్కన ఉండి చూస్తుంటాను కానీ కర్మను మార్చలేను అన్నాడు కృష్ణుడు. అదేంటి కృష్ణా! నీ భక్తుల పక్కనే ఉంటూ వారు ఆపదలో ఉంటే చూస్తూ ఊరుకుంటావా? అన్యాయం కదూ అన్నాడు ఉద్ధవుడు. కృష్ణుడు నవ్వుతూ... మిత్రమా! నేను పక్కన ఉన్నాననే భావన ఉంటే అసలు తప్పే చెయ్యరు కదా భక్తులు అన్నాడు. తత్త్వం బోధపడింది ఉద్ధవుడికి. ఇంకా ఎన్నో సందేహాలు అడిగాడు. అన్నిటికీ తృప్తిగా సమాధానాలు చెప్పాడు పరమాత్మ. అవతార పరిసమాప్తి కాలంలో ఉద్ధవుడి పేరు మీద లోకం తన మీద వేసే నిందలు, వేసే ప్రశ్నలన్నింటికీ పరమాత్మ సమాధానం చెప్పాడు. ఈ సమాధానాల సమాహారమే 'ఉద్ధవగీత'గా ప్రసిద్ధిపొందింది.

**ఆ అయిదు భావాలు...** శ్రీకృష్ణుడు లీలామానుష రూపుడు. మానవుడిగా, దైవంగా మార్చిమార్చి తన వైభవాన్ని ప్రదర్శించాడు. శాంత, దాస్య, వాత్సల్య, సఖ్య, మధుర భావాలను భక్తులు భగవంతుడిని చేరుకునే సులభ మార్గాలుగా భావించాలి. వాటిని స్వయంగా శ్రీకృష్ణుడి జీవితంలో కూడా మనం చూడొచ్చు.

**శాంతం:** ఎంత ఉద్రిక్త పరిస్థితుల్లోనైనా నందనందనుడు శాంతంగా వ్యవహరించాడు. శిశుపాలుడు నిండు సభలో అవమానపరిచి అనరాని మాటలు అంటున్నా ప్రతిఘటించలేదు. ఉద్రేకపడలేదు. భీష్మాదులు శిశుపాలుడిని హెచ్చరిస్తున్నా తాను మాత్రం పౌరుషానికి పోలేదు. ఇచ్చిన మాట ప్రకారం నూరు తప్పులను శాంతంగానే కాచాడు.

**దాస్యం:** పెద్దల వద్ద వినయ విధేయతలతో ఉండడమే దాస్యభావం. దేవాదిదేవుడైనా అగ్రజుల వద్ద అణకువగానే మెలిగాడు. గురువు సాందీపుని వద్ద బంటులా పనిచేశాడు. రేపల్లెలో గోవుల కాపరిగా ఆ మూగజీవాలనూ సేవించాడు. అందుకే దాస్యంలో ఆయనను మించిన దివ్యాంశుడు లేరంటారు.

వాత్సల్యం: చిన్న వాళ్లతో ప్రేమగా, ఆదరంగా ఉండడం వాత్సల్యం. ధీరగంభీరుడైన దేవకీపుత్రుడు వాత్యల్యానికి కూడా మారుపేరు. తనను ఆశ్రయించిన వారిని ఆదుకోవడంలో ఆయనను మించిన కరుణామూర్తి మరొకరు కానరారు. ద్రౌపది 'అన్నా! నీవే దిక్కు' అన్నందుకు నిండు సభలో ఆమె గౌరవాన్ని కాపాడాడు. సుయోధనుడు రాజభోగాలను సిద్ధంచేసినా, విదురుని ప్రేమపూర్వక ఆహ్వానాన్నే మన్నించాడు.

**సఖ్యం:** సన్నిహితులతో, స్నేహితులతో ప్రేమగా ఉండడం సఖ్యం. సఖ్యభావంతో సన్నిహితుల హృదయాల్లో నిలిచిపోయాడు ఈ హృ షీకేశుడు. చిన్ననాటి స్నేహితుడు కుచేలుడు నిరుపేదైనా, సతీ స మేతంగా అతని పాదాలు కడిగి ఆ జలాన్ని తన తలపై చలు ్లకు న్నాడు. ఆయన తెచ్చిన అటుకులనే మధురపదార్థాలుగా స్వీక రిం చాడు. ఇకఅర్జునుడికిఇష్టసఖుడిగాతుదివరకువెన్నంటి కాపాడాడు.

**మధురభావం:** తనను ఆరాధించే వాళ్లతో అంతే ఆరాధనతో ఏకమైపోవడం మధురభావం. గోపికలను మధురభావంతో ముంచెత్తి వాళ్లను అనేక లీలల్లో ఓలలాడించాడు. వారికి అలౌకికమైన ఆనందాన్ని అందిస్తూనే అంతిమంగా వారికి మోక్షాన్ని ప్రసాదించాడు. మధురభావం పరమాత్మ ఏ ఇతర అవతారంలోనూ కనిపించదు.

# చందన రూపుడు.. సింహాచలేశుడు





దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీనరసింహస్వామి ఇక్కడ కొలువై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

**ఆలయ చరిత్ర-స్థల పురాణం :** స్వయంభూవైన సింహాచల శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అద్భుతమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందర్భాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన నృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ నృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగువేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసాదంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందర్భాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

**ప్రధాన పూజలు :** 1. స్వామి వారి నిత్యకల్యాణం: టిక్కెట్టు ధర రూ.1000, రోజూ జరిగే ఈ సేవలో స్వామివారి పట్టు శేష వస్త్రం, చీర, రవికె, 80 గ్రాముల బరువు ఉండే 6 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు, ఆరుగురికి ఉచిత దర్శనం, అన్నదానంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తారు.

2. స్వర్ణ పుష్పార్చన: టిక్కెట్టు ధర రూ.1116, ప్రతి గురువారం ఉదయం 7 గంటల నుంచి గంటపాటు జరుగుతుంది. పాల్గొన్న వారికి కండువా, రవికె, 2 లడ్డూలు, 2 పులిహోర ప్యాకెట్లు ఉచితంగా అందజేస్తారు.

**ఇతర సేవల ధరలు** సహస్రనామార్చన: రూ.200, అష్టోత్తర శతనామార్చన: రూ.100, లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన: రూ.50, గరుడ సేవ: రూ.300, కప్పస్తంభ ఆలింగనం: రూ.25, లక్ష్మీనారాయణ వ్రతం: రూ.50, గోపూజ: రూ.50 గోసంరక్షణ పథకం విరాళం: రూ.1116, పశువుకట్టు: రూ.15, అన్నప్రాశన, అక్షరాభ్యాసం: రూ.50. ద్విచక్రవాహన పూజ: రూ.100, కారు పూజ: రూ.200 కేశఖండన: రూ.10

**టిక్కెట్లు దొరికే స్థలాలు:** అన్ని పూజా టిక్కెట్లు ఆలయంలోని కప్పస్తంభం వద్ద ఇస్తారు. రూ.100 దర్శనం టిక్కెట్లను గాలిగోపురం వద్ద ప్రత్యేక కౌంటర్లో ఇస్తారు. రూ.20 టిక్కెట్లు క్యూలైన్ల మధ్యలోనే ఇస్తారు.

**ప్రసాదాల ధరలు :** లడ్డూ(80గ్రాములు): రూ.5, పులిహోర : రూ.5, చక్కెర పొంగలి: రూ.3, రవ్వ లడ్డూ : రూ.2, దర్శన వేళలు , ఉదయం 6.30 నుంచి 11.30 వరకు సర్వదర్శనం, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు రాజభోగం సందర్భంగా అరగంట పాటు దర్శనాలు నిలుపుదల చేస్తారు. మధ్యాహ్నం 12 నుంచి 2.30 వరకు సర్వదర్శనం. మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు పవళింపు సేవ. దర్శనాలు ఉండవు . సాయంత్రం 3 నుంచి రాత్రి 7 వరకు సర్వదర్శనం. రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన. దర్శనాలు లభించవు. రాత్రి 8.30 నుంచి 9 వరకు సర్వదర్శనం. రాత్రి 9.00 పవళింపు సేవ జరిగి తలుపులు మూసివేస్తారు. మరలా ఉదయం 6.30కి యథావిధిగా దర్శనాలు లభిస్తాయి. దర్శనం టిక్కెట్ల ధరలు,రూ.100 గాలిగోపురం నుంచి అంతరాలయంలోకి ప్రవేశం. రూ.100 అష్టోత్తరం టిక్కెట్టు. అంతరాలయంలో గోత్రనామాలతో పూజ చేస్తారు. రూ.20 సాధారణ క్యూలైన్ల నుంచి ఆలయంలోకి ప్రవేశం.

**రవాణా సౌకర్యం :** సింహాచల క్షేత్రం విశాఖపట్నం ద్వారా నౌకా, రైలు, రోడ్డు, విమాన మార్గాల్లో అనుసంధానమై ఉంది. విశాఖపట్నం విమానాశ్రయం నుంచి కేవలం 11 కి.మీ, విశాఖ ప్రధాన రైల్వే స్టేషన్ నుంచి 11 కి.మీ, విశాఖపట్నం బస్ స్టేషన్ నుంచి 12 కి.మీ దూరంలో ఉంది. సింహాచలానికి 5 కి.మీల దూరంలో గోపాలపట్నం వద్ద సింహాచలం రైల్వే స్టేషన్ కూడా ఉంది. ఆయా ప్రాంతాల నుంచి సింహాచలానికి విస్తృత రవాణా సదుపాయం ఉంది. అన్ని చోట్ల నుంచి నిత్యం పదుల సంఖ్యలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా వుంది. సింహాచలం కొండ దిగువ నుంచి ఎగువకు మాత్రం సింహాచలం దేవస్థానమే ప్రత్యేక వాహనాలను నడుపుతోంది. సొంత వాహనాలు ఉంటే నామమాత్రపు (రూ.10) టోల్ రుసుము చెల్లించి ఆ వాహనాల్లోనే చేరుకోవచ్చు. కొండ పైకి చేరుకునేందుకు దేవస్థానం వారు నాలుగు, ఆర్టీసీ వారు 20 బస్సులు నడుపుతున్నారు. ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుంది. ఇక చందనోత్సవం, గిరి ప్రదక్షిణ, ముక్కోటి ఏకాదశి, బ్రహ్మోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో ఆర్టీసీ మరిన్ని ప్రత్యేక సర్వీసులు నడుపుతుంది. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా స్వామివారి ఆలయ గాలిగోపురం పక్కన లిఫ్టు సౌకర్యం ఏర్పాటు చేశారు.

**వసతి వివరాలు :** కొండపై సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే పలు సత్రాలు ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చందన టూరిస్టు రెస్ట్ హౌస్, తితిదే సత్రాలు ఉన్నాయి. కొండ కింద పలు ప్రైవేటు వసతి గదులు అందుబాటులో వున్నాయి.

**ఇతర దర్శనీయ స్థలాలు :** ఆండాళ్ సన్నిధి(గోదాదేవి), సింహవల్లీ తాయారు సన్నిధి, లక్ష్మి నారాయణ సన్నిధి, త్రిపురాంతక స్వామి ఆలయం, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, శ్రీసీతారామస్వామి ఆలయం, గంగాధర, అడివివరం గ్రామం నుంచి 3 కి.మీల దూరంలో భైరవస్వామి సన్నిధి, కొండ దిగువ న వరాహ పుష్కరిణి, కొండ మెట్ల మార్గంలో ఆంజనేయ స్వామి ఆలయం, కొండపై శ్రీకృష్ణదేవరాయలు వేయించిన విజయ స్థూపం, సింహాచలానికి 8 కి.మీ దూరంలో శ్రీమాధవ స్వామి, వేణుగోపాల స్వామి, మల్లికార్జున స్వామి ఆలయాలు ఇక్కడికొచ్చే పర్యాటకులు, భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

**పరిసరాల్లోని దర్శనీయ స్థలాలు :** ఇక ప్రముఖ పర్యాటక ప్రాంతంగా పేరున్న విశాఖపట్నం, భీమిలి బీచ్, తొట్లకొండ బౌద్ధారామం, తదితరాలు ఉన్నాయి. ఇవి కాక, ఆంధ్రా వూటీగా పేరున్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, బొర్రా గుహలు, అరకులోయ (సుమారు 100 కి.మీ) వెళ్లడమూ సౌలభ్యంగా ఉండటం సింహాచలం వచ్చే పర్యాటకులకు కలిసొచ్చే అంశాలుగా చెప్పుకోవచ్చు.

# హిరోషిమా, నాగాసాకి అణుబాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?

1945 సంవత్సరం వస్తూ వస్తూనే జపాన్‌లో సామాన్యుల జీవితాలను నరకప్రాయం చేసింది. షాపుల్లో గుడ్లు, పాలు, టీ, కాఫీలు పూర్తిగా మాయమయ్యాయి. పాఠశాలల మైదానాల్లో, ఇంటి అవరణల్లో కూరగాయలు పెంచుకుని వాటినే తినేవారు. పెట్రోల్ సామాన్యులకు అందనంత ఖరీదైన వస్తువుగా మారిపోయింది. రోడ్లపై ఎక్కడా సొంత కార్లు పరుగులు తీస్తూ కనిపించేవి కావు. హిరోషిమా రహదారుల్లో ఎక్కడచూసినా సైకిళ్లలో, కాలినడకన వెళ్లే జనం, సైనికుల వాహనాలే కనిపించేవి. 1945 ఆగస్ట్ 6.. ఉదయం 7 గంటలకు దక్షిణం వైపు నుంచి వస్తున్న అమెరికా విమానాలను రాడార్లు పసిగట్టాయి. చెవులు చిల్లులు పడేలా హెచ్చరిక సైరన్ మోగింది. జపాన్ అంతటా రేడియో కార్యక్రమాలను నిలిపివేశారు. జపాన్‌లో అప్పటికే పెట్రోల్ నిల్వలు నిండుకున్నాయి. దాంతో ఆ విమానాలను అడ్డుకోడానికి జపాన్ తమ విమానాలను పంపించలేకపోయింది. 8 గంటలకు హెచ్చరిక సైరన్ ఆగింది. రేడియో కార్యక్రమాలు మళ్లీ మొదలయ్యాయి. 8 గంటల 9 నిమిషాలకు అమెరికా వైమానిక దళం కల్నల్ పాల్ టిబెట్స్ తన బీ-29 విమానం 'ఎనోలా గే' ఇంటర్ కమ్‌లో ఒక ప్రకటన చేశారు. 'మీ గాగుల్స్ తీసుకోండి, వాటిని మీ నుదుటిపై పెట్టుకోండి' అన్నాడు.

## కౌంట్ డౌన్ మొదలవగానే



'కౌంట్ డౌన్ మొదలవగానే, వాటిని మీ కళ్లకు పెట్టుకోండి. మీకు కింద భారీ వెలుగు కనిపించకుండా పోయేవరకూ వాటిని అలాగే ఉంచుకోండి'. విమానం పొట్టలో 3.5 మీటర్ల పొడవు, 4 టన్నుల బరువుతో బ్లూ-వైట్ రంగులతో ఉన్న 'లిటిల్ బాయ్' బాంబు ఉంది. దానిని టాప్ సీక్రెట్ మన్‌హాటన్ ప్రాజెక్ట్ కింద లాస్ అలామోస్, న్యూ మెక్సికోలో ఉన్న ప్రయోగశాలల్లో తయారు చేశారు. దాని తయారీని చాలా రహస్యంగా ఉంచారు. ఎంత రహస్యంగా అంటే, అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ మరణించాక, ఉపాధ్యక్షుడు హారీ ట్రూమెన్ కొత్త అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వరకూ ఆయనకు కూడా దాని గురించి తెలీదు. 'ఎనోలా గే' కుడి రెక్క నుంచి పది మీటర్ల దూరంలో ఒక కిలోమీటర్ వెనుక 'గెట్ ఆర్టిస్ట్' అనే ఇంకో బీ-29 విమానం ఎగురుతోంది. అక్కడ మూడో బాంబర్ కూడా వెళ్తోంది. దానిని జార్జ్ మార్క్‌వర్డ్ నడుపుతున్నారు. ఆయనకు ఫొటోలు తీసే బాధ్యత మాత్రమే అప్పగించారు. సరిగ్గా 8 గంటల 13 నిమిషాలకు 'ఎనోలా గే, బాంబార్డియర్ మేజర్ టామ్స్ ఫ్రేబీకి హెడ్ ఫోన్లో 'ఇటీజ్ ఆల్ యువర్స్' అని కల్నల్ పాల్ టిబెట్స్ సందేశం వినిపించింది.. తర్వాత ఆయన ఇంటర్‌కామ్‌లో 'మీ గాగుల్స్ పెట్టుకోండి' అన్నాడు. ఫ్రేబీకి తన గాగుల్స్ నుంచి టార్గెట్ ఏఓఐ బ్రిడ్జ్ కనిపించగానే, 'ఐ హావ్ గాటిట్' అని అరిచాడు.

## హిరోషిమాపై పడిన లిటిల్ బాయ్



సరిగ్గా 8 గంటల 15 నిమిషాలకు 'ఎనోలా గే' నుంచి బయటకు వచ్చిన లిటిల్ బాయ్ హిరోషిమా మీద పడడం మొదలైంది.. 'ఎనోలా గే' నుంచి లిటిల్ బాయ్ కిందకు రావడానికి 43 సెకన్లు పట్టింది. గాలులు వేగంగా వీస్తుండడంతో అది తన లక్ష్యం ఏఓఐ బ్రిడ్జికి 250 మీటర్ల దూరంలో ఉన్న షీమా సర్జికల్ క్లినిక్ పైన పడింది. అది పేలినపుడు ఆ శక్తి 12,500 టన్నుల టీఎంటీతో సమానంగా ఉంది. ఆ ఉష్ణోగ్రత హఠాత్తుగా 10 లక్షల సెంటీగ్రేడ్‌కు చేరింది. 'ద గ్రేట్ ఆర్టిస్ట్'లో ఉన్న పైలెట్ మేజర్ చార్లెస్ స్వీనీ పైనుంచి చూసినపుడు విశాలంగా ఉన్న ఒక అగ్నిగోళం ఏర్పడడం కనిపించింది. ఒకే ఒక్క క్షణంలో నగరంలోని కాంక్రీట్ భవనాలు తప్ప భూమిపై వస్తువులన్నీ మాయమైపోయాయి. విస్ఫోటనం తీవ్రతతో గ్రౌండ్ జీరో నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న అన్ని భవనాల కిటికీ అద్దాలూ ముక్కలైపోయాయి.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## ఆటం బాంబ్ వేసిన విమానం ఏమైంది.?



హిరోషిమా నగరంలో రెండు వంతుల భవనాలు ఒక్క క్షణంలోనే ధ్వంసమయ్యాయి. కొన్ని కిలోమీటర్ల వరకూ మంటలు తుఫానులా వ్యాపించాయి. ఒక్క క్షణంలోనే నగరంలోని రెండున్నర లక్షల జనాభాలో 30 శాతం మంది అంటే 80 వేల మందిని మృత్యువు బలి తీసుకుంది. విస్ఫోటనం జరగగానే 'ఎనోలా గే' ముందు కేబిన్లోకి కూడా ఆ వెలుగు వ్యాపించింది. పైలెట్ పాల్ టిబెట్స్‌కు తన పళ్లు వణికినట్టు వింతగా అనిపించింది. విమానం వెనుక భాగంలో కూచున్న టెయిల్ గన్నర్ బాబ్ కేరన్, తన కొడాక్ కెమెరా తీశాడు. కింద కనిపిస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయడం మొదలుపెట్టాడు. కింద ఎర్రటి మేఘాల మధ్య తెల్లటి పొగ 3 వేల అడుగుల వరకూ పైకి ఎగిసింది. అది ఒక పుట్టగొడుగు ఆకారంలో కనిపించింది. 'ఎనోలా గే' కో పైలెట్ కెప్టెన్ రాబర్ట్ లూయిస్ తన లాగ్ బుక్‌లో 'మై గాడ్ వాట్ హావ్ వియ్ డన్?' అని రాశాడు. 'ఎనోలా గే' వెపనియర్ విలియమ్ పార్సన్స్ 'ప్రయోగం విజయవంతమైంది, విమానంలో పరిస్థితి మామూలుగా ఉంది' అని ఒక కోడ్ సందేశం పంపించాడు.

## బాంబు నేలను తాకినప్పుడు ఏం జరిగింది.?



జపాన్ నౌకా దళం డ్రాఫ్ట్‌మెన్ సుతోమూ యామాగూచీ దృష్టి పైన ఎగిరే విమానంపై పడింది. విమానం నుంచి ఒక చిన్న నల్లటి వస్తువు కింద పడుతుండడం కనిపించింది. తర్వాత క్షణంలోనే అతడికి కళ్ల ముందు చూపు పోయేంత వెలుగు వచ్చింది. అతడి అవయవాలన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో చేతులతో కళ్లు మూసుకున్న అతడు నేలపై బోర్లా పడిపోయాడు. కింద భూమి కంపించడంతో యామాగూచీ సుమారు అర మీటరు ఎత్తుకు ఎగిరిపడ్డాడు. తను తిరిగి కళ్లు తెరిచినప్పుడు చుట్టూ అంధకారం అలుముకుని ఉంది. హఠాత్తుగా అతడికి తన ఎడమ వైపున, ఎడమ చేతి దగ్గర భరించలేనంత వేడిగా అనిపించింది. వాంతి చేసుకోవాలనిపిస్తోంది. కళ్లు తిరుగుతున్నాయి. స్పృహ తప్పుతోంది. అప్పుడే అతడికి కొంత దూరంలో ఒక చెట్టు కనిపించింది. దాని ఆకులన్నీ పూర్తిగా రాలిపోయి ఉన్నాయి. ఆ చెట్టు వరకూ వెళ్లడానికి అతడు తన బలమంతా ఉపయోగించాడు. ఎలాగోలా అక్కడికి చేరుకుని దాని మొదలు దగ్గర కూచున్నాడు. అప్పటికే అతడి గొంతు పూర్తిగా ఎండిపోయింది. దాహంతో తపించి పోతున్నాడు.

## బతికి బయటపడినా




హిరోషిమా తూర్పు ప్రాంతంలో ఒక రైలు నగరం వైపు వస్తోంది. సైనికులు హఠాత్తుగా వెళ్తున్న ఆ రైలును ఆపేశారు. లోపల ఉన్న వాళ్లందర్నీ కిందకు దించేసి వెళ్లిపొమ్మన్నారు. డబ్బాలను ఇంజన్ నుంచి వేరు చేసి, అక్కడే ఆపేశారు. కానీ ఇంజన్ మాత్రం ముందుకెళ్లిపోయింది. కానీ అది ఎంతో దూరం వెళ్లలేకపోయింది. ఎందుకంటే కాలినడకన వెళ్లే వారితో ఆ రైల్వే లైన్ అంతా నిండిపోయి ఉంది.వారిలో కొంతమంది ముఖం నుంచి చర్మం ఊడిపోయింది. కొంతమంది చేతులు విరిగిపోయి శరీరానికి వేలాడుతున్నాయి. కొంతమంది చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. వాళ్లందరి నోటి నుంచి ఒకే మాట వస్తోంది. 'నీళ్లు.. నీళ్లు కావాలి.'

## నేను చనిపోతానా.?




అణుబాంబు విస్ఫోటనంతో ఏర్పడిన మేఘాల వల్ల సుమారు 11 గంటలకు హిరోషిమాలో భారీ వర్షం కురవడం మొదలైంది. ఆ వర్షం నల్లగా పడుతోంది. దానిలో దుమ్ము, ధూళి, విస్ఫోటనంతో ఉత్పన్నమైన రేడియో ధార్మిక లక్షణాలు ఉన్నాయి. నిజానికి, ఆ వర్షం చిక్కగా ఉన్న నల్లటి రంగులా ఉంది. గ్రీజులా ఉన్న ఆ వర్షంతో గోడలపై, బట్టలపై మరకలు పడ్డాయి. అక్కడ ఆకులు లేని చెట్టు కింద కూచున్న యామాగూచీ మాత్రం రేడియో యాక్టివ్ వర్షంలో తడవకుండా ఉండగలిగాడు. కాస్త దూరంలోనే ఒక గుంత కనిపించిందంతో అక్కడికి పాక్కుంటూ వెళ్లాడు. అక్కడ ఒక మహిళ ఉంది. ఆమె బట్టలన్నీ కాలిపోయాయి. చర్మం కూడా కమిలి ఎర్రగా అయిపోయింది. ఆమె లేవాలని ప్రయత్నించింది. కానీ పడిపోయింది. లేవలేని స్థితిలో 'సాయం చేయండి, సాయం చేయండి' అంటోంది. యామాగూచీని చూడగానే గొంతు తెచ్చుకున్న ఆమె 'నేను చనిపోబోతున్నానా' అని అడిగింది. అప్పుడే అక్కడకు ఇద్దరు విద్యార్థులు వచ్చారు. వాళ్లకేం కాలేదు. వాళ్లు యామాగూచీతో 'మీరు బాగా కాలిపోయినట్టు కనిపిస్తున్నారు' అన్నారు. యామాగూచీ తన ముఖాన్ని మెల్లగా తడుముకున్నాడు. చర్మం ఊడి చేతికి వస్తున్నట్టు అనిపిస్తోంది. నల్లగా అయిపోయిన తన చేతులు అంతకంతకూ వాచిపోతున్నాయి. ఆ విద్యార్థులు యామాగూచీని తీసుకుని క్లినిక్ చేరారు. అక్కడ కాలిపోయిన శవాలు ఉన్నాయి. కొంతమంది చేతులు కాస్త కదులుతున్నాయి. కానీ ఎక్కువ మంది శరీరాలు ఎలాంటి చలనం లేకుండా ఉన్నాయి. అక్కడ ఒక కంపౌండర్ యామాగూచీ ముఖంపై తెల్లటి క్రీమ్ రాశాడు. చేతికి కట్టు కట్టాడు. అక్కడ రెండు బిస్కెట్లు, కొన్ని నీళ్లు ఇచ్చారు. బిస్కెట్ కొరకగానే అతడు వాంతి చేసుకున్నాడు.

## హిరోషిమా విధ్వంసం చూసిన మొదటి విలేఖరి



స్థానిక విలేకరి 37 ఏళ్ల సాతోషీ నాకామురా ఆరోజు హిరోషిమాకు కాస్త దూరంలో ఉన్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లడం వల్ల ప్రమాదం తప్పించుకున్నారు. హిరోషిమాపై అణుబాంబు పడినప్పుడు, ఆ ప్రభావంతో ఆయన నేలమీద పడ్డారు. తన ముఖానికి పగిలిన అద్దాలు గుచ్చుకున్నాయి. తర్వాత నాకామురా తన సైకిల్ తీసుకుని హిరోషిమా వైపు బయల్దేరారు. నాకామురా హిరోషిమా విధ్వంసాన్ని చూసిన తొలి విలేకరి అయ్యారు. ఆయన డోమీ వార్తా ఏజెన్సీకి ఒకాయామా ఆఫీసు నుంచి మొదటి వార్త డిక్టేట్ చేశారు. '8 గంటల 16 నిమిషాలకు శత్రువులు రెండు విమానాల్లో హిరోషిమాపై ఒక ప్రత్యేక బాంబు వేశారు. హిరోషిమా మొత్తం నాశనం అయిపోయింది. సుమారు లక్షా 70 వేల మంది చనిపోయారు' అని చెప్పారు. ఈ వార్త విన్న డోమీ బ్యూరో చీఫ్, నాకామురాతో అది నిజం కాదేమో అన్నారు. ఒక్క బాంబు వల్ల హిరోషిమాలో అంత మంది చనిపోతారా? నీ రిపోర్టులో మృతుల సంఖ్య మార్చాలని చెప్పారు. ఎందుకంటే సైన్యం దాన్ని అంగీకరించడానికి సిద్ధంగా లేదు. దాంతో కోపం వచ్చిన నాకమూరా టెలిఫోన్లోనే 'సైనికులు మూరు?లు' అని గట్టిగా అరిచాడు.

## మూడు రోజుల తర్వాత నాగసాకి మీద పడిన 'ఫ్యాట్ మ్యాన్'



1945 ఆగస్టు 9 మధ్యాహ్నం. జపాన్‌లోని మరో నగరం నాగసాకిలో బీ-29 బాంబర్లు రెండో ఆటం బాంబు జారవిడిచాయి. అది కిందకు చేరడానికి 43 సెకన్లు పట్టింది. బాంబు విస్ఫోటనంతో కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ ధ్వంసమైపోయింది. ఉష్ణ కిరణాలు మనుషుల శరీరంలోని ప్రతి నీటిబొట్టునూ ఆవిరి చేశాయి. క్షణంలోనే చాలా మంది చనిపోయారు, జంతువులు మాడిపోయాయి. పేలుడు తీవ్రతకు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇళ్ల అద్దాలు కూడా ముక్కలైపోయాయి. విస్ఫోటనంతో ఎగసిన వెలుగు కొన్ని సెకన్లే ఉన్నా, దానివల్ల ఏర్పడిన వేడి చర్మంపై థర్డ్ డిగ్రీ బర్న్స్ వచ్చేలా కాల్చేసింది. బాంబు పడిన ప్రాంతానికి 500 మీటర్ల దూరంలో షిరోయామా ప్రైమరీ స్కూల్లో కాంక్రీట్ స్తంభాలు తప్ప వేరే ఏం మిగల్లేదు. అక్కడే నిలబడ్డ చియోకో ఇగాషిరా భయంకరమైన పేలుడు శబ్దాన్ని విన్నాడు. అప్పుడు తన వీపు నుంచి కొంత భాగం ఎగిరిపోయినట్టు అతడికి అనిపించింది. ఇగాషిరా వెంటనే కూతురికి తన శరీరాన్ని అడ్డుపెట్టి కవర్ చేశాడు. ఆ సమయంలో ఆమె తలపై వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి. కనుబొమల్లో ఒక్క వెంట్రుక కూడా మిగల్లేదు. ఇగాషిరా సాయం కోసం అరవాలని ప్రయత్నించాడు. కానీ తన నోటి నుంచి మాట రాలేదు.

## క్షణంలో నాగాసాకి నేలమట్టం



బాంబు పడిన కేంద్రానికి కిలోమీటర్ పరిధిలో ప్రతి వస్తువూ వేడికి ఆవిరైపోయింది. అన్నీ కాలి బూడిదైపోయాయి. మైక్రో సెకను లోపలే నాగాసాకీ జైలులోని మూడు భవనాలు నేలమట్టం అయ్యాయి. జైల్లో ఉన్న ఒక్కరు కూడా బతకలేదు. రూట్ నంబర్ 206లో కరెంటుతో నడిచే ట్రామ్ నామరూపాలు లేకుండా పోయింది. నాగసాకీ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో డాక్టర్ తకాషీ నగాయీ తన తరగతిలో ప్రాక్టీస్ చేయించడం కోసం కొన్ని ఎక్స్ రే ఫిల్ములు వెతుకుతున్నారు. అప్పుడే అతడికి చూపు పోగొట్టేంత వెలుగు కనిపించింది. ఆ పేలుడు తీవ్రతతో కిటికీ అద్దాలు పగిలి గది లోపలికొచ్చి పడ్డాయి. ఆ కిటికీల నుంచి గాలి వేగంగా లోపలికొచ్చింది. డాక్టర్ తకాషీ గాల్లో ఎగిరి పడ్డారు. ఆయన ముఖంపై కుడివైపు కోసుకుపోయింది. ముఖమంతా వేడిగా ఉన్న రక్తం కారుతోంది. అంతగా గాయపడ్డా తనకు ఎలాంటి నొప్పి లేకపోవడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది.

## ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకూ




ఆస్పత్రి బయట ఏ వస్తువూ గుర్తించేలా లేదు. అక్కడే ఉన్న సునియో తోమీతా కింద పడిన తన స్నేహితుడు కామోతోను తన భుజాలపై ఎత్తుకోడానికి ప్రయత్నించాడు. కానీ అతడి చేతులకు స్నేహితుడి మాంసం మాత్రమే వచ్చింది. కామోతో మళ్లీ కింద పడిపోయాడు. చనిపోతున్న వారికి, చనిపోయిన వారికి నోటి నుంచి రక్తం వచ్చింది. తోమీతా వాళ్ల మధ్యకు వెళ్లి నీళ్లు అందించాడు. వారికి ఏం కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. కానీ కాసేపటికి అతడు, ప్రొఫెసర్ సికీ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. ఆయన చుట్టూ సుమారు 20 శవాలు పడున్నాయి. ఎక్కడ చూసినా మంటలు చెలరేగుతున్నాయి. విస్ఫోటనం జరిగిన స్థలం నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉన్న ఒక టార్పెడో ఫ్యాక్టరీలో మిత్సుయీ తకీనో కూడా స్పృహతప్పి నేలపై పడిపోయింది. ఆమెకు స్పృహ వచ్చినపుడు చుట్టూ జనాల అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. ఆమె పైనంతా శిథిలాలు పడున్నాయి. ఆమె కష్టంగా తన కుడి చేతిని తప్పించగలిగింది, కానీ కింద నేలపై ఆమెకు తడిగా ఏదో తగిలింది. తడిమి చూసినపుడు, నేలపై తన రక్తమే ఉందని, తను రక్తపు మడుగులో ఉన్నానని ఆమెకు తెలిసింది.

**( క్రేక్ కోలీ పుస్తకం 'నాగాసాకీ', జేమ్స్ డెల్‌గా ర్డో పుస్తకం 'న్యూక్లియర్ డాన్', చికాసావు మోరాసామీ పుస్తకం 'ద వైట్ స్కై ఇన్ హిరోషిమా' ఆధారంగా )**

# పాకిస్థాన్‌లోని శక్తిపీఠం

# హింగ్లాజ్ దేవీ ఆలయం

పురాణ గాథలు, ఆచారాల పరంగా లయకారకుడైన పరమ శివుడి అర్ధాంగి పార్వతిదేవిని ఆరాధించే ఆలయాలు ఉన్న మహిమాన్విత ప్రదేశాలను శక్తి పీఠాలుగా పేర్కొంటారు. అసలు శక్తి పీఠాలు ఎన్ని? మనదేశంలో చాలామందికి తెలిసిన శక్తి పీఠాలు 18. అయితే, 'ప్రాణేశ్వరీ ప్రాణధాత్రీ పంచాశత్పీఠరూపిణీ' అని లలితా సహస్రనామావళి 51శక్తి పీఠాలు ఉన్నట్లు చెబుతోంది. పురాణ గ్రంథాలను పరిశీలిస్తే, 108 శక్తి పీఠాలు ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. కాళీ పురాణంలో 18 శక్తి పీఠాల గురించి చెబితే, దేవీ భాగవతంలో 66 శక్తి పీఠాలు ఉన్నట్లు చెప్పారు. శక్తి పీఠాలను అర్థం చేసుకోవడానికి శరీరాన్ని అంటిపెట్టుకుని జగద్రక్షణ కార్యాన్ని మానేస్తాడు. దీంతో దేవతలు వెళ్లి, విష్ణుమూర్తికి మొరపెట్టుకుంటారు. దేవతల ప్రార్థన మన్నించిన శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ఖండాలుగా చేసి, శివుడి కర్తవ్యాన్ని గుర్తు చేస్తాడు. సతీదేవి శరీర భాగాలు పడిన ప్రదేశాలనే శక్తి పీఠాలుగా భక్తులకు, ముఖ్యంగా తంత్ర సాధకులకు ఆరాధాన క్షేత్రాలు అయ్యాయి. వాటిలో శిరో భాగం(బ్రహ్మ రంధ్రం' హింగోళమనే ప్రదేశంలో పడింది. అదే ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉన్న శక్తి పీఠం హింగ్లాజ్





పురాణ ప్రాతిపదిక కొంత మేరకు ఉపయోగపడితే, ఉపాసన పరమైన శాస్త్రం మరికొంత ఉంటుంది. యోగశాస్త్రంలోనూ, మంత్రశాస్త్రంలోనూ ఈ శక్తి పీఠాల ప్రస్తావనం ఉంది. చైతన్యానికి ఆవాసం మానవ దేహం. 51 శక్తులు మన శరీరంలో అంతర్లీనమై ఈ దేహాన్ని నడిపిస్తున్నాయని చెబుతారు. కళ్లు, చెవులు, పాదాలు, చేతులు ఇలా ప్రతిది ఒక శక్తికి ప్రతీక. అవన్నీ కలిసిన దేహమే శక్తి రూపం.


లంకాయాం శంకరీదేవీ, కామాక్షీ కాంచికాపురే
ప్రద్యుమ్నే శృంగళాదేవీ, చాముండీ క్రౌంచపట్టణే
అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా
కొల్హాపురే మహాలక్ష్మీ, మాహుర్యే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ, పీఠిక్యాం పురుహూతికా
ఓఢ్యాయాం గిరిజాదేవి, మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ, గయా మాంగళ్యగౌరికా
వారాణస్యాం విశాలాక్షీ, కాష్మీరేషు సరస్వతీ
అష్టాదశ సుపీఠాని యోగినామపి దుర్లభమ్
సాయంకాలే పఠేన్నిత్యం, సర్వశతృవినాశనమ్
సర్వరోగహరం దివ్యం సర్వ సంపత్కరం శుభమ్



ఇలా దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల గురించి మనకు ఈ శ్లోకం తెలియజేస్తుంది. అయితే, 51 శక్తి పీఠాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు అందులో తప్పకుండా ఉండే శక్తి పీఠం హింగ్లాజ్ దేవి. ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ రాష్ట్రంలో ఉందీ శక్తి పీఠం. పాకిస్థానీయులు ఈ ఆలయాన్ని నానీ మందిరంగా పిలుస్తారు.

**ఇది పురాణగాథ :** దక్ష ప్రజాపతి కుమార్తె సతీదేవి (దాక్షాయణి). కైలాస పర్వతంపై నిత్యం ధ్యానంలో ఉండే పరమశివుడిని చూసి మోహిస్తుంది. ఆ లయకారుడినే తన ప్రాణనాథుడిగా భావిస్తుంది. తండ్రి మాటను కాదని, దేవదేవుడిని వివాహమాడుతుంది. తన నిర్ణయానికి విరుద్ధంగా శివుడిని పరిణయమాడటం ఇష్టం లేని దక్షుడు కోపంతో బృహస్పతియాగాన్ని తలపెడతాడు. దేవతలందరినీ ఆహ్వానిస్తాడు కానీ, తన కుమార్తె సతీదేవి, అల్లుడు పరమేశ్వరుడిని మాత్రం పిలవడు. తండ్రి యాగానికి వెళ్తానని సతీదేవి బయలుదేరుతుంది. పిలుపు రాకుండా వెళ్లడం శ్రేయస్కరం కాదని, శివుడు వారించినా, 'పుట్టింటి వారు ప్రత్యేకంగా పిలవాలా ఏంటీ' అని ప్రమథగణాలను వెంటబెట్టుకుని యాగానికి వెళ్తుంది. అక్కడ అందరి ముందు శివుడిని దక్షుడు అవమానిస్తాడు. శివనింద సహించలేక సతీదేవి యోగాగ్నిలో భస్మమైపోతుంది. సతీదేవి మరణ వార్త విన్న శివుడు ఆగ్రహంతో ఊగిపోతాడు. ప్రమథ గణాలతో కలిసి శివ తాండవం చేస్తూ దక్షయగ్నాన్ని భగ్నం చేస్తాడు. కానీ, సతీ వియోగ దుఃఖంతో ఆమె మృత దేవి ఆలయం. ప్రతి శక్తి పీఠంలోను దాక్షాయణీ మాత భైరవుని (శివుని) తోడుగా దర్శనమిస్తుంది.మరొక స్థల పురాణం ప్రకారం త్రేతాయుగంలో విచిత్రుడు అనే సూర్యవంశానికి చెందిన క్షత్రియ రాజుకు హింగోళుడు, సుందరుడు అనే కుమారులు పుడతారు. వీరు ప్రజలను, రుషులను పీడించి హింసిస్తుంటారు. ఆ రాకుమారుల బారి నుంచి తమను రక్షించవలసిందిగా ప్రజలు శివుడిని ప్రార్థిస్తారు. శివుని ఆజ్ఞానుసారం గణపతి సుందరుడిని సంహరిస్తాడు. దాంతో రెచ్చిపోయిన హింగోళుడు మరింత విజృంభించి ప్రజలను కష్టాలకు గురిచేస్తాడు. బెంబేలెత్తిన ప్రజలు పరాశక్తిని ఆశ్రయిస్తారు. శక్తి అతడిని వెంటాడుతూ ఈ గుహలలో తన త్రిశూలంతో సంహరిస్తుంది. చనిపోయే ముందు హింగోళునికి ఇచ్చిన వరం ప్రకారం ఆ ప్రాంతంలో కొలువై అతడి పేరుతో హింగుళాదేవిగా ప్రసిద్ధి చెందింది.

మరో ఇతిహాసం ప్రకారం పరశురాముడు క్షత్రియ సంహారం చేస్తున్నప్పుడు 12 మంది క్షత్రియులకు బ్రాహ్మణ వేషం వేసి పరశు రాముడి బారి నుంచి కాపాడతారు. ఆ క్షత్రియుల సంతతి తరువాతి కాలంలో బ్రహ్మ క్షత్రియులుగా పిలువబడుతున్నారు. ఈ బ్రహ్మక్షత్రియుల కులదేవత హింగుళాదేవి.మరో కథనం ప్రకారం దధీచి మహర్షి రత్నసేనుడు అనే సింధుదేశ రాజును పరశురాముడి బారి నుంచి రక్షించడానికి ఆశ్రయమిస్తాడు. దధీచి ఆశ్రమంలో లేని సమయం చూసి పరశురాముడు రత్నసేనుడిని సంహరిస్తాడు. రత్నసేనుడి కుమారులను బ్రాహ్మణ వటువులుగా భావించి వదిలివేస్తాడు. వారిలో జయసేనుడు సింధు రాజ్యానికి వెళ్లి పరిపాలన కొనసాగించాడు. పరశురాముడు అతడిని మట్టుపెట్టడానికి వచ్చినప్పుడు దధీచి మహర్షి ప్రసాదించిన హింగుళా దేవీ మంత్ర ప్రభావంతో కాపాడబడతాడు. ఈ దేవి జయసేనుడిని కాపాడటమే కాక పరశురాముని క్షత్రియవధను నిలిపివేయమని ఆజ్ఞాపిస్తుంది.



ఇక రామాయణం ప్రకారం, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మ హత్యదోష నివారణ కోసం హింగ్లాజ్ దేవిని సందర్శించాడని చెబుతారు.

**ఎక్కడ ఉంది :** భారత స్వాతంత్ర్యానంతరం ముస్లిం మెజార్టీ ఉన్న ప్రాంతంగా పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. అయితే, వేదకాలం నుంచి ఆ ప్రాంతమంతా భారత దేశంలో అంతర్భాగం. అక్కడ కూడా వివిధ రావంతం దేదీవ్యమానంగా



వెలిగింది. ఎన్నో హిందూ ఆలయాలు అక్కడ ఉన్నాయి. అయితే, ఇప్పుడు ఆ దేశం మొత్తం జనాభాలో హిందూ జనాభా 1.5శాతం మాత్రమే. దేశ విభజన తర్వాత చాలా తక్కువ మంది మాత్రమే అక్కడ ఉండిపోయారు. అయినా, ఇప్పటికీ పలు హిందూ ఆలయాలు పాకిస్థాన్‌లో ఉన్నాయి. వాటిలో హింగ్లాజ్ దేవి ఆలయం ఒకటి. హింగ్లాజ్ దేవిని ముస్లింలు బీబీ నానీగా పిలుస్తారు. పలువురు ముస్లింలు హింగ్లాజ్ దేవిని పూజిస్తారు కూడా. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ తూర్పు ప్రాంతానికి పశ్చిమ ప్రాంతానికి మధ్యలో హింగ్లాజ్ దేవి ఆలయం ఉంది. కరాచీ నుంచి 250కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు మార్గం ద్వారానే ఆలయానికి చేరుకోవాలి.

**వసంత కాలంలో జాతర :** ఏటా ఏప్రిల్ మాసంలో నాలుగు రోజులపాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో సాధువులు, హఠయోగులు హింగ్లాజ్ దేవిని కొలుస్తారు. అనేక మంది భక్తులు ఉత్సవాల సందర్భంగా ఈ దేవతను కొలిచి మొక్కు బడులు చెల్లించుకుంటారు. స్థానిక ముస్లింలు ఈ ఉత్సవాలను నానీకీ హజ్ అని పిలుస్తారు. హింగ్లాజ్ దేవి ఉత్సవాలు జరిగే సమయంలో భక్తులు పాదయాత్రగా వెళతారు. ఎందుకంటే ఎడారి ప్రాంతాన్ని తలపించే ఆ రహదారి గుండా వెళ్తే అక్కడ వీచే వేడి గాలులు శరీరాన్ని తాకి చేసిన పాపాలను పోగొడతాయని వారి నమ్మకం. అలా పవిత్రమైన దేహంతో అమ్మవారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావిస్తారు. ఒకప్పుడు కేవలం కాలినడకన మాత్రమే అక్కడకు వెళ్లాల్సి వచ్చేది. ఆ తర్వాత ఒంటెలు, గాడిదలపై ప్రయాణించి ఆలయానికి చేరుకునేవారు. 2004 తర్వాత ప్రభుత్వం ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో వాహనాల్లో నేరుగా దేవి ఆలయానికి చేరుకోవచ్చు. అయితే, సంప్రదాయం పాటించే వారు ఇప్పటికీ హింగ్లాజ్ దేవి ఆలయానికి నడిచి వెళ్తారు. అలా ఆలయ సమీపానికి చేరుకున్న భక్తులు అక్కడ ప్రవహించే హింగ్లోజ్ నదిలో స్నానమాచరించి దేవిని దర్శించుకుంటారు. హింగ్లాజ్ దేవిని దర్శించుకున్న తర్వాత భక్తులు అక్కడి సమీపంలో ఉన్న చంద్రగప్, కందేవారీ అనే బురదతో కూడిన అగ్నిపర్వతంపైకి వెళ్తారు. ఆ బురదలో పూలు చల్లి, తమ వెంట తెచ్చుకున్న కొబ్బరి కాయలను అందులో ముంచుతారు. బురద అంటిన ఆ కొబ్బరి కాయలను ఇంటిలో పెట్టుకుంటే శుభాలు జరుగుతాయని మరికొందరి నమ్మకం. కొందరు ఆ బురదను శరీరానికి పూసుకుంటారు. మరి కొందరు ఆ బురదతో చిన్న ఇళ్లు కడతారు. అలా చేస్తే వారి సొంత ఇంటి కల నిజమవుతుందని విశ్వాసం. హింగ్లాజ్ దేవి ఆలయం చుట్టూ గణేశ్‌దేవ, కాళీ మాత, గురుఘోరక్ నాథ్ ధుని, బ్రహ్మకుధ్, తిర్‌కుంద్, గురు నానక్‌రావ్, రామ్‌జరోఖా బేతక్, అనిల్‌కుద్, చౌరాసీ పర్వతం, చంద్రగూప్, అఘోరి పూజ తదితర ఆలయాలు, ప్రార్థనా ప్రదేశాలు ఉన్నాయి.

**కర్తార్‌పూర్ కారిడార్‌లా..** సిక్కులకు కర్తార్‌పూర్ కారిడార్‌లా భారతదేశంలోని హిందువులు హింగ్లాజ్‌దేవిని దర్శించుకోవడానికి కారిడార్‌ను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. భాజపా మాజీ ఎంపీ తరుణ్ విజయ్ ఇదే విషయంపై ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. హింగ్లాజ్ దేవి ఆలయానికి కారిడార్‌ను ఏర్పాటు చేస్తే, ఇరుదేశాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. హింగ్లాజ్ దేవిని తమ కులదైవంగా భావించే వాళ్లు భారత్‌లో అనేకమంది ఉన్నారని, అలాంటి వాళ్లు ఆ దేవిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని ఆయన విన్నవించారు.






**గోపీచంద్ 'సాహసం' :**

ఒకప్పుడు హింగ్లాజ్‌దేవి ఆలయం గురించి తెలుగువారికి పెద్దగా తెలియదు. గోపీచంద్ కథానాయకుడిగా చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో వచ్చిన 'సాహసం' చిత్రం ఈ ఆలయ ఇతివృత్తంగా సాగుతుంది.

ఓం హింగులే పరమ హింగులే
అమృతరూపిణీ తనుశక్తి
మనః శివే శ్రీ హింగుళాయ నమః స్వాహా



## 'కుర్చీ మడతపెట్టి' సాంగ్‌కు డ్యాన్స్ చేసిన
# మృణాల్ ఠాకూర్

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం గుంటూరు కారం. ఈ సినిమాలోని 'కుర్చీ మడతపెట్టి' పాట ఎంత ఫేమస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మొగించింది ఈ పాట.

ఇప్పటికే ఈ పాటకు కోలీవుడ్‌తో పాటు మాలీవుడ్ సెలబ్రిటీలు స్టెప్పులు వేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాటకు టాలీవుడ్ భామ సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ డ్యాన్స్ చేసింది.రీసెంట్‌గా ఓ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మృణాల్ ఠాకూర్ 'కుర్చీ మడతపెట్టి' సాంగ్‌కు స్టెప్పులేసింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సినిమాల విషయానికి వస్తే.. ప్రభాస్ కల్కి సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించిన ఈ భామ ప్రస్తుతం వరుసగా బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాలతో పాటు తుమ్ హి హెూ సినిమాలతో ఈ భామ బిజీగా గడుపుతుంది.

## ఓటీటీలోకి 'బాలు గాని టాకీస్'..
# స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

తెలుగు ఓటీటీ వేదిక ఆహా మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో మన ముందుకు వచ్చింది. ఇప్పటికే కొత్త పోరడు, భామ కలాపం, కలర్ ఫొటో వంటి చిత్రాలను తెరకెక్కించిన ఈ సంస్థ తాజాగా మరో ఇంట్రెస్టింగ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆహా సమర్పణలో వస్తున్న తాజా చిత్రం బాలు గాని టాకీస్ ఈ సినిమాకు విశ్వనాథన్ ప్రతాప్ దర్శకత్వం వహిస్తుండగా.. శివ రామ చంద్రవరపు శరణ్య శర్మ హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని మేకర్స్ ప్రకటించారు. అక్టోబరు 4 నుంచి ఈ మూవీ ఆహాలో స్ట్రీమింగ్ అవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్రంలో హీరో పేరు బాలు అని. అతడికి థియేటర్ ఉన్నట్లు అలాగే బాలకృష్ణకు వీరాభిమాని తెలుస్తుంది.

బాలయ్య వీరాభిమాని అయిన బాలు జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది తెలియాలి అంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాలి.

ఈ సినిమాను శ్రీనిధి సాగర్, పి రూపక్ ప్రణవ్ తేజ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రఘు కుంచె, సుధాకర్ రెడ్డి, వంశీ నెక్కంటి, సురేష్ పూజారి, శేఖర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# ఆర్‌టీ 75 క్రేజీ న్యూస్..
## రవితేజ ఫస్ట్ లుక్, టైటిల్ అనౌన్స్‌మెంట్ అప్పుడే..!



ధమాకా సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది టాలీవుడ్ క్రేజీ కాంబో రవితేజ , శ్రీలీల ఈ ఇద్దరి కలయికలో రవితేజ బెంచ్ మార్క్ ప్రాజెక్ట్ రవితేజ 75 వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా షురూ అయింది. కాగా చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తిక విషయాలు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి.తాజా టాక్ ప్రకారం ఆర్‌టీ 75 టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ దసరా సందర్భంగా ఉండబోతుందట. అంతేకాదు ఇందులో రవితేజ మరోసారి పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. లేటెస్ట్ వార్తల ప్రకారం ఈ ప్రాజెక్ట్ షూటింగ్ 40 శాతం పూర్తవగా.. నెక్స్ట్ షెడ్యూల్ అక్టోబర్ మొదటివారంలో షురూ కానుందని తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ మూడు వారాలపాటు కొనసాగనుందట. ఈ చిత్రంలో రవితేజ ఆర్‌పీఎఫ్ (రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్) ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడని ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.

2025లో సంక్రాంతి కానుకగా ఈ సినిమా రానున్నట్టు వార్తలు తెరపైకి వస్తుండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఆర్‌టీ75లో రవితేజ పాత్ర ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశారు మేకర్స్. రవితేజ ఖాకీ అవతార్‌లో కనిపించిన విక్రమార్కుడు, క్రాక్ సినిమాలు కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచాయని తెలిసిందే. ఇప్పుడు మరోసారి పోలీసాఫీసర్‌గా కనిపించనుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

## తెలుగులోకి వచ్చేసిన
# బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ 'ముంజ్యా'



బాలీవుడ్ నటి శార్వారీ వాఘ్, అజయ్ వర్మ ప్రధాన పాత్రలలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'ముంజ్యా'. ఆదిత్య చోప్రా యష్ రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్ రూపొందించిన స్పై యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి రూ.100 కోట్ల కలెక్షన్లు సాధించడమే కాకుండా మంచి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించాడు.అయితే ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా ఒక హిందీలోనే ఉండడంతో హారర్ సినిమాలను ఇష్టపడే అభిమానులు నిరాశకు గురయ్యారు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాను తెలుగు వెర్షన్‌లో కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బిట్టు (అభయ్ వర్మ) తనకు నచ్చినట్లు బ్రతుకుదాం అనుకుంటాడు. అయితే బిట్టు తల్లి పమ్మి (మోనా సింగ్)కి అతిజాగ్రత్త ఎక్కువ. అందుకే బిట్టును తనకు నచ్చినట్టుగా బ్రతకనివ్వదు. కానీ బిట్టు మాత్రం స్వేచ్ఛగా ఉండాలని కలలు కంటుంటాడు. ఇదిలావుంటే తన అమ్మమ్మ ఉండే కొంకణ్ ప్రాంతంలోని ఒక ఊరికి బిట్టు, పమ్మి కలిసి వెళ్తారు. అయితే ఆ ఊరిలో ముంజ్య అనే ఒక పిల్ల దయ్యం ఎంతోకాలంగా తన కోరికను తీర్చుకోవడానికి ఎదురుచూస్తుంటుంది.

అయితే బిట్టు అనుకోకుండా ఆ పిల్ల దయ్యం దగ్గరికి వెళ్లగా అతడిని వశపరచుకుంటుంది ముంజ్య. తనకు మాత్రమే కనిపిస్తూ తనను టార్చర్ చేస్తుంటుంది. అయితే అసలు ముంజ్య ఎవరు. బిట్టు వెనక మాత్రమే ఎందుకు పడుతుంది. అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## ఫుడ్ బిజినెస్‌లోకి
## ఎంటర్ అయిన
# చిరుత హీరోయిన్



మెగా హీరో రామ్ చరణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది బీహారీ బ్యూటీ నేహా శర్మ ఎంట్రీతోనే తన అందాలతో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది ఈ భామ. అనంతరం వరుణ్ సందేశ్ 'కుర్రాడు' సినిమాలో కనిపించి అలరించింది. అయితే ఈ రెండు సినిమాల తర్వాత అవకాశాలు సరిగ్గా రాకా తెలుగు సినిమాలకు దూరమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం బాలీవుడ్‌లో సినిమాలు చేస్తుంది. అయితే ఈ భామ తాజాగా ఫుడ్ బిజినెస్‌లోకి ఎంటర్ అవ్వబోతున్నట్లు తెలుస్తుంది.దదేశ రాజధాని ఢిల్లీలోని వసంత విహార్‌లో 'కాల్ మీ బెన్' అనే పేరుతో జపనీస్ రెస్టారెంట్‌ను ప్రారంభించింది ఈ భామ. ఈ విషయాన్ని బాలీవుడ్ మీడియా ప్రచూరించింది. ఇక సినిమాల విషయానికి వస్తే.. నేహా శర్మ ప్రస్తుతం 'హేరా ఫేరీ 3లో నటిస్తుంది. రీసెంట్‌గా నేహా తండ్రి బీహార్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటి చేసి ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే.

# మా నష్టానికి బాధ్యులెవరు.?

## - హైడ్రా కూల్చివేతలతో దొర్లి దొర్లి ఏడుస్తున్న బాధితులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్లో మొన్నటి వరకు కూల్చివేతలకు బ్రేక్ వేసిన హైడ్రా మళ్ళీ కూల్చివేతలను మొదలుపెట్టింది. హైదరాబాదులోని చెరువుల ఆక్రమణలపైన కొరడా ఝుళిపిస్తుంది. ఆదివారం కూకట్ పల్లి నల్ల చెరువులో 16 కమర్షియల్ షెడ్లను కూల్చివేసి నాలుగు ఎకరాలను స్వాధీనం చేసుకుంది హైడ్రా. మరోవైపు అమీన్ పూర్ కృష్ణారెడ్డిపేటలో మూడు భవనాలు కూల్చివేసి ఎకరం స్థలాన్ని స్వాధీనం చేసుకుంది.

**- 8 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా**

అంతేకాదు పటేల్ గూడాలో 25 విల్లాలను కూల్చిన హైడ్రా అధికారులు మూడు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మొత్తం మూడు ప్రాంతాలలో కూల్చివేతలతో ఎనిమిది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు హైడ్రా అధికారులు. భారీగా పోలీసులను మోహరించి కూల్చివేతలకు పాల్పడిన హైడ్రా అధికారుల పైన అక్కడ స్థానికంగా వ్యాపారం చేసుకుంటున్న వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**- రెండు నెలల గడువైనా ఇవ్వాలని విజ్ఞప్తి.. కనికరించని హైడ్రా**

కూకట్ పల్లిలోని నల్లచెరువులో ఆక్రమణలను కూల్చివేసే సమయంలో అక్కడ స్థానికులు కన్నీరు మున్నీరయ్యారు. కనీసం తమకు రెండు నెలల గడువైనా ఇవ్వాలంటూ కన్నీరు పెట్టుకున్నారు. అయినా హైడ్రా కనికరించలేదు. నా భార్య కడుపుతో ఉంది సామాన్లు తీసుకునే టైమ్ కూడా ఇవ్వరా అంటూ ఓ బాధితుడు వాపోతున్నా పట్టించుకోలేదు.



**- మా నష్టానికి బాధ్యులెవరు.. బాధితులు కన్నీరుమున్నీరు**

ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలకు పాల్పడుతున్నారని, తమకు జరిగిన నష్టానికి బాధ్యులు ఎవరు అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏవో చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్న తమను ఈ రకంగా నడిరోడ్డున పడేయడం భావ్యం కాదని వారు లబోదిబోమన్నారు. హైడ్రా అధికారులు కూల్చివేస్తున్న సమయంలో వ్యాపారాలు చేసుకుంటున్న వారు వారి షెడ్లలోని సామాన్లు బయటపెట్టుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

**- వీధిన పడేశారని బాధితుల ఆవేదన**



కిందపడి దొర్లి దొరలు ఏడ్చారు. ఇది చాలా అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ముందే చెబితే అక్కడ నుంచి ఖాళీ చేసి వేరే ప్రాంతాలలో షాపులు ఏర్పాటు చేసుకునే వారిమని, అలా కాకుండా అకస్మాత్తుగా వచ్చి కూల్చివేతలకు పాల్పడడం దారుణమని వారు వాపోతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను నడిరోడ్డుకు లాగిందని కన్నీటి పర్యంతమవుతున్నారు.

**- రేపటి నుండి ఎలా బ్రతకాలి.. రేవంత్ కు బాధితుల ప్రశ్న**

ఇప్పటికైనా హైడ్రా కూల్చివేతలపైన రేవంత్ సర్కార్ తమ వంటి మధ్యతరగతి వారిని ఇబ్బంది పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు అంటున్నారు. తాము నిర్వహిస్తున్న షాపులు ఎఫ్టీఎల్ పరిధిలో, బఫర్ జోన్ లో ఉన్నట్టు తమకు తెలియదని, ఒకవేళ అలా తెలిస్తే తాము వేరే ప్రాంతంలో షాపులను నిర్వహించుకునే వారిమని వారు లబోదిబోమంటున్నారు. రేపటి నుంచి తాము ఎలా బ్రతకాలి అని రేవంత్ సర్కార్ ను ప్రశ్నిస్తున్నారు. ఈ నష్టానికి బాధ్యులు ఎవరు అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కన్నీళ్ళతో అడుగుతున్నారు.

# తప్పులు జరగలేదంటే రాజకీయ సన్యాసం

**- పొంగులేటికి కేటీఆర్ సవాల్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అమృత్ పథకం టెండర్లలో ఎలాంటి తప్పులు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సవాల్ విసిరారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిన్న ఒక మంత్రి తప్పు జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని బిల్డప్ ఇచ్చారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇద్దరం కలిసి హైకోర్టు సీజే దగ్గరకి పోదాం. వెంటనే సిట్టింగ్ జడ్జితోని ఎంక్వయిరీ చేయిద్దాం. సిట్టింగ్ జడ్జి గనుక ఇందులో తప్పులు ఎం జరగలేదు అంటే నేను రాజకీయ సన్యాసం చేస్తా' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. హైకోర్టు సీజే దగ్గరికి రాడానికి మంత్రిగారికి ఇబ్బంది ఉంది అంటే డేట్, టైం ఫిక్స్ చేయండి ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదామని అన్నారు.



ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయాలని మంత్రి, ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు కేటీఆర్ తెలిపారు. బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందన్నారు. భార్య సోదరుడు బావమరిది కాకుండా ఏమవుతారని ప్రశ్నించారు. చట్టాలే కాదు చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని అన్నారు. ఫోర్త్ సిటీ కాదు ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అంటూ ఎద్దేవా చేశారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా సీఎం రేవంత్ కుటుంబ అవినీతిని తేలుస్తామన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయాడని సీఎంకు కూడా తెలుసన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సీజే దగ్గరకు మంత్రి పొంగులేటి తనతో రావాలని, టెండర్లలో తప్పులేమీ జరగలేదంటే రాజకీయ సన్యాసం చేస్తానని అన్నారు. సీఎం ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని టెండర్లు రద్దు చేయాలన్నారు.

# త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ


## - మూడు పార్టీల్లో కష్టపడిన వారికి ప్రాధాన్యం

**- మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామస్థాయి నేతలతో టెలీకాన్ఫరెన్స్**

**- కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు**

**- 100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు వివరించాలన్న చంద్రబాబు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం చంద్రబాబు నేడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, గ్రామ స్థాయి టీడీపీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, వారి త్యాగాలు చిరస్మరణీయం అని కొనియాడారు. కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచామని వెల్లడించారు. పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంపవర్‌మెంట్ విభాగం ద్వారా యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణను ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు అంటున్నారని వివరించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలు చేస్తామని తెలిపారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మన పాలన ఉండాలన్నారు చంద్రబాబు నాయుడు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం



రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి వ్యవస్థలను సర్వనాశనం చేసింది. నాడు వారు చేసిన పాపాలే నేడు ప్రజలకు శాపాలుగా మారాయి. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల జరిగిన నష్టాన్ని ప్రజా క్షేత్రంలో వివరించాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో మనం చేసిన పనులు ప్రజలకు తెలపాలి. గత పాలకులు పాపాలను ప్రజలకు తెలియజేయాలి. సంక్షేమం,అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి టీడీపీని తిరుగులేని శక్తిగా మారుస్తానన్న సీఎం చంద్రబాబు. ప్రజల సెంటిమెంట్ తోనూ ఆడుకునే స్థాయికి గత పాలకులు దిగజారారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించారు. దోషులను వదలబోము. నేరం చేయడం, తప్పించుకోడానికి ఎదురుదాడి చేయడం అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్ధాలను పదేపదే చెప్పి ప్రజలను మోసం చేస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుండే ప్రక్షాళన మొదలు పెట్టాం. తిరుమలలో గోవింద నామస్మరణ తప్ప ఏ ఇతర నినాదాలు వినిపించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రజలంతా ఇది మంచి ప్రభుత్వం అని భావిస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఖజానాలో డబ్బులు లేకపోయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నాం. గత అసమర్థ పాలనతో ప్రభుత్వంలోని పలు విభాగాలు గాడితప్పాయి. వాటిని సరిదిద్దుతున్నాము. పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ ముందుకు పోతున్నాం. మనది ప్రజా ప్రభుత్వం ఆర్భాటాలు లేవు. 100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు చెప్పండి. నేతలు ఇంటింటికీ వెళ్లాలి. గ్రామ, వార్డు సచివాలయాలతో పార్టీ ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలి. చారిత్రాత్మక విజయం అందించిన ప్రజలకు మనం సంక్షేమం, అభివృద్ధి అందించాలన్నారు చంద్రబాబు.

# కేసీఆర్ కుటుంబంలో లొల్లి షురూ

**- కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు**

**- కేసీఆర్ కుటుంబంలో గొడవలు మొదలయ్యాయని ఆరోపణ**

**- ఆయన వస్తే కేటీఆర్, హరీష్ రావు జైలుకు వెళ్తారని జోస్యం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంలో గొడవలు మొదలయ్యాయని త్వరలోనే కేటీఆర్, హరీష్ రావు జైలుకు వెళ్లటం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమృత్ టెండర్లలో విషయంలో భారీ అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై స్పందించిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. అవినీతి జరిగినట్లుగా ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించిన మంత్రి ఉంటే కేటీఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి రూ. 8888 కోట్లు మంజూరు అయినట్టు ఆధారాలు తీసుకొస్తే తామంతా దేనికైనా సిద్ధమేనని కోమటిరెడ్డి సవాల్ విసిరారు. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్ ఆలోచించి మాట్లాడాలని.. చిన్నపిల్లాడిలా మాట్లాడొద్దని హితవు పలికారు. కేసీఆర్ కుటుంబంలో ఇప్పటికే గొడవలు షురూ అయ్యాయని అందుకే కేటీఆర్ నోటికొచ్చినట్టుగా మాట్లాడుతున్నారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడి పదవి తనకొద్దని.. కేసీఆర్ అంటున్నారన్న కోమటిరెడ్డి.. ఆ పదవి నాకంటే నాకు కావాలంటూ కేటీఆర్, హరీశ్ రావు పట్టుబడుతున్నారంటూ చెప్పుకొచ్చారు. ఇక ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి హైదారాబాద్‌కు వస్తే కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ జైలుకు వెళ్లడం ఖాయమంటూ కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు వెళ్లి ప్రభాకర్ రావును హైదరాబాద్‌కు రావొద్దంటూ కేటీఆర్, హరీష్ రావు దండం పెట్టి వచ్చారని ఆరోపించారు. ఒకవేళ ప్రభాకర్ రావు హైదరాబాద్‌కు వచ్చి అప్రూవర్‌గా మారితే మాత్రం ఇద్దరు జైలుకు వెళ్లటం ఖాయమని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒకదాని తర్వాత ఒకటి నెరవేరుస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారంటూ మంత్రి కోమటిరెడ్డి దుయ్యబట్టారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు తెలంగాణలో తుడిచిపెట్టుకుపోయిందని ఎద్దేవా చేశారు. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కనిపించదని తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు బచ్చాగాళ్లని ఆధారాలు లేకుండా ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు ఊరుకోరని కోమటిరెడ్డి తెలిపారు. ఇక ఎన్నికల సమయంలో కోడ్ నిబంధనలకు విరుద్ధంగా తన బినామీ సత్యం రామలింగరాజు కుమారుడి కంపెనీకి కేటీఆర్ టెండర్లు కట్టబెట్టారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ప్రపంచస్థాయిలో తెలుగువారి ఇజ్జత్ తీసిన రామలింగరాజు కుమారుడు కేటీఆర్‌కు రైట్ హ్యాండ్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# శ్రీవారి ఆలయంలో శాంతి హోమం



తిరుమల (ప్రశ్న న్యూస్) తిరుమల లడ్డూ అపవిత్రమైందన్న వార్తల మధ్య టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.తిరుమలలో శాంతి హోమం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఆగమ సలహా మండలి నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా నేడు ఉదయం ఆరు గంటల నుంచి 10 గంటల వరకూ శాంతి హోమం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు బావి పక్కన ఉన్న యాగశాలలో శాంతి హోమం నిర్వహిస్తారు.శాంతి హోమంలో భాగంగా వాస్తు హోమం, పంచగవ్య ప్రోక్షణ, గో పాలు, పెరుగు, పంచితంతో ఆరాధన చేయనున్నారు. ఈ యాగంలో ఎనిమిది మంది అర్చకులు, ముగ్గురు ఆగమ సలహాదారులు పాల్గొంటారు. ఈ విషయాన్ని టీటీడీ ఈవో జె.శ్యామలరావు వెల్లడించారు. తిరుపతి లడ్డూ అపవిత్రం విషయమై ఆదివారం విలేకర్లతో మాట్లాడిన శ్యామలరావు కీలక వివరాలు వెల్లడించారు. తిరుమలలో కల్తీ నెయ్యి విషయం భక్తులను ఆందోళన కలిగించిందని అన్నారు.భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అభిప్రాయపడ్డారు. అయితే ప్రస్తుతం ఆవు నెయ్యి తీసుకునే విధానంలో మార్పు తెచ్చామన్న టీటీడీ ఈవో నందిని, ఆల్ఫా సంస్థల నుంచి స్వచ్ఛమైన ఆవు నెయ్యిని కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. కేజీ నెయ్యి రూ.475 లకు కొంటున్నామని చెప్పారు. ప్రస్తుతం లడ్డూ తయారీకి సరఫరా అవుతున్న నెయ్యిని కూడా ఎన్‌డీబీబీకి పంపామన్న శ్యామలరావు రిపోర్టు సైతం స్వచ్ఛమైన నెయ్యిగా నిర్ధారించిందన్నారు. ఎనేబియల్ ల్యాబ్స్‌కు నెయ్యిని ఎప్పటికప్పుడు టెస్టింగ్ కు పంపిస్తున్నామని తెలిపారు. మరోవైపు తిరుమల లడ్డూ నాణ్యతకు సంబంధించి 18 మందితో సెన్సరీ ప్యానల్ ఏర్పాటు చేసినట్లు టీటీడీ ఈవో వెల్లడించారు. సీఎఫ్‌టీఆర్‌ఐలో వీరంతా శిక్షణ తీసుకున్నారన్న ఈవో.. టీటీడీ ద్వారా కూడా మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చామన్నారు. వీరంతా లడ్డూ సువాసన, రుచి బాగుందని రేటింగ్ ఇచ్చారన్నారు. మరోవైపు తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ల్యాబ్ ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చిందనీ.. డిసెంబర్ నెలలో ఈ ల్యాబ్ ఏర్పాటు పూర్తవుతుందన్నారు. ఏటా నిర్వహించిన ప్రకారమే ఈ ఏడాది కూడా ఆగస్టులో పవిత్రోత్సవాలు నిర్వహించామని.. దీంతో దోషాలు తొలగిపోయాయని అన్నారు. అయితే ప్రస్తుతం భక్తుల్లో నెలకొన్న ఆందోళన నేపథ్యంలో ఆగమ సలహాదారుల నిర్ణయం మేరకు ఒక రోజు శాంతి హోమం నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈవో వెల్లడించారు. రేపు ఉదయం ఆరు నుంచి పది గంటల వరకూ శాంతి యాగం జరుగుతుందని.. మూడు హోమ గుండాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588